


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 34 | మంగళవారం 25 - 2 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 34 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 25 TUESDAY FEBRUARY 2025 PAGES : 8 Rs :2-00

## ఫిక్స్ అయిపోండి... ఈ ఐదేళ్లలో మీకు ప్రతిపక్ష హోదా రాదు

### వైసీపీపై పవన్ ఘాటు వ్యాఖ్యలు



అమరావతి: వైసీపీని ప్రతిపక్షంగా గుర్తించాలంటూ ఏపీ బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం సమయంలో వైసీపీ సభ్యులు నినాదాలు చేసిన సంగతి తెలిసిందే. దాదాపు 11 నిమిషాల పాటు గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసిన వైసీపీ సభ్యులు... ఆ తర్వాత సభ నుంచి వాకౌట్ చేశారు. వైసీపీ డిమాండ్ పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్ష హోదా అనేది ముఖ్యమంత్రి, స్పీకర్ ఇస్తే తీసుకునేది కాదని... ఆ హోదాను ప్రజలు ఇస్తారని పవన్ చెప్పారు. వైసీపీకి ప్రజలు కేవలం 11 సీట్లను మాత్రమే ఇచ్చారని... రాష్ట్రంలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన అని... జనసేనకు వచ్చినన్ని సీట్లు కూడా వైసీపీకి రాలేదని ఎద్దేవా చేశారు. వైసీపీకి ప్రతిపక్ష హోదా రాదని చెప్పారు. జనసేన కంటే ఒక్క సీటు ఎక్కువ వచ్చి ఉన్నా ప్రతిపక్ష హోదా ఇచ్చేవాళ్లమని తెలిపారు. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే సభను అడ్డుకుంటామంటే కుదరదని పవన్ అన్నారు. సభకు వచ్చిన వెంటనే ఆందోళన చేయడం వైసీపీ దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు. ఈ ఐదేళ్లలో మీకు ప్రతిపక్ష హోదా రాదు... ఫిక్స్ అయిపోండని అన్నారు. ప్రత్యేక హోదా ఇవ్వడానికి నిబంధనలు ఉన్నాయని అన్నారు. జ్వరంతో బాధప డుతున్నప్పటికీ అసెంబ్లీకి వచ్చిన గవర్నర్ రెం డు గంటల సేపు ప్రసంగించారని... ఆయన ప్రసంగాన్ని అడ్డుకోవడానికి వైసీపీ యత్నించడం దారుణమని అన్నారు. వైసీపీ నేతలు హుందాగా వ్యవహరించడం నేర్చుకోవాలని చెప్పారు. ప్రజలు ఇచ్చిన 11 సీట్లను గౌరవించి సభకు రావాలని... మీకు వచ్చిన సీట్లకు అనుగుణంగా సభలో మాట్లా డేందుకు స్పీకర్ సమయాన్ని కేటాయిస్తారని అన్నారు.

## మిర్చి రైతులకు శుభవార్త.... చంద్రబాబు లేఖకు సానుకూలంగా స్పందించిన కేంద్రం



అమరావతి: ఏపీ మిర్చి రైతుల పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల కేంద్రానికి లేఖ రాసిన సంగతి తెలిసిందే. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తోనూ మిర్చి రైతుల అంశంపై మాట్లాడారు. ఈ నేపథ్యంలో, చంద్రబాబు ప్రయత్నాలు ఫలించాయి. ఏపీ మిర్చి రైతుల పట్ల కేంద్రం సానుకూలంగా స్పందించింది. క్వింటా మిర్చికి రూ.11,781 ధర ఇవ్వాలని కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్రం మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద ఈ మేరకు మిర్చికి ధరను ప్రకటించింది. ఈ ధరను కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం చెరి సగం భరించనున్నాయి. కాగా, ఏపీ నుంచి 2.58 లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి సేకరణకు కేంద్రం అవకాశం కల్పించింది. 2024-25 సీజన్ లో పండిన మిర్చికి వర్తించేలా తాజా ఉత్తర్వులు నెల రోజుల పాటు అమల్లో ఉంటాయని తెలుస్తోంది.

## ఏపీ బడ్జెట్ సమావేశాలు... గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం హైలైట్స్

**అమరావతి,:**ఏపీ బడ్జెట్ సమావేశాలు ఈ ఉదయం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. ఎన్నికల్లో తమ ప్రభుత్వానికి ప్రజలు తిరుగులేని మెజార్టీ ఇచ్చారని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో ఎంతో నష్టపోయామని అన్నారు.

గవర్నర్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు:

సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నాం.
మా ప్రభుత్వం వచ్చిన తర్వాత తలసరి ఆదాయం పెరిగింది.
ప్రతి నెల ఒకటో తేదీనే ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందిస్తున్నాం.
పెన్షన్లను రూ. 4 వేలకు పెంచాం.
విద్య, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాం.
అన్న క్యాంటీన్లు తెచ్చి పేదవాళ్ల ఆకలి తీరుస్తున్నాం.
2047 నాటికి స్వర్ణాంధ్ర కలను సాకారం చేస్తాం.
పోలవరం, అమరావతిని పట్టాలెక్కించాం.
ఇప్పటి వరకు ఇన్వెస్టర్లు రూ. 6.5 లక్షల పెట్టుబడులు పెట్టారు.
రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ రూ. 16 లక్షల కోట్లకు విస్తరించింది.
పరిశ్రమలు, పరిపాలన, ఆర్థిక వృద్ధిలో ఏఐని



వినియోగిస్తున్నాం.
పీపుల్స్ ఫస్ట్ విధానంతో స్వర్ణాంధ్ర సాధనకు సమగ్ర రోడ్ మ్యాప్ సిద్ధం చేశాం.
కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం.
బీసీ వర్గాల ఉన్నతి కోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాం.
నామినేటెడ్ పోస్టులు, స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాం.
వైజాగ్ స్టీల్ ప్రైవేటీకరణ ఆగిపోయింది.
ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం.
మెరిట్ ఆధారంగా 9 యూనివర్సిటీలకు వీసీలను నియమించాం.
2027 నాటికి పోలవరంను పూర్తి చేస్తాం.
పోలవరం-బనకచర్ల పూర్తయితే రాయలసీమలో కరవు ఉండదు.
ప్రతి ఇంటికి ఒక వ్యాపారవేత్త ఉండాలనేది మా లక్ష్యం.
ఏపీని ఐటీలో టాప్ లో నిలిపేలా కొత్త ఐటీ పాలసీ తీసుకొచ్చాం.
వైసీపీ నిలిపివేసిన 93 కేంద్ర పథకాల్లో 74 పథకాలను పునరుద్ధరించాం.
ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.
వెలిగొండ ప్రాజెక్ట్ ను త్వరలోనే పూర్తిచేస్తాం.
10 పోర్టులను అంతర్జాతీయ పోర్టులుగా అభివృద్ధి చేస్తున్నాం.
2029 నాటికి విశాఖలో 46 కిలోమీటర్లు, విజయవాడలో 38.40 కిలోమీటర్ల మెట్రో రైల్ నిర్మాణం జరుగుతుంది.
20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేశాం.

## తొలి ప్రాధాన్యత ఓట్లతోనే కూటమి అభ్యర్థులు గెలవాలి: నారా లోకేశ్



అమరావతి: ఉభయ గోదా వరి, కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తొలి ప్రాధాన్యత ఓట్లతోనే కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీతో ఘన విజయం సాధించాలని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఎమ్మె ల్సీ ఎన్నికలపై పార్టీ సీనియర్ నేతలతో మంత్రి లోకేశ్ నేడు ఉండవల్లి నివాసంలో సమీ క్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రచా రానికి అతి తక్కువ సమయం మాత్రమే ఉండటంతో టెక్నాలజీ వినియోగం ద్వారా ప్రతి ఓటరును అభ్యర్థించాలని అన్నారు. ఎన్నికల ముందు రోజు శివరాత్రి పండుగ నేపథ్యంలో ప్రతి ఓటరు పోలింగ్ బూత్ లకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకునేలా ఇన్ చార్జి మంత్రులు, శాసనసభ్యులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఎన్నికల రోజు పరిస్థితిని ఎప్పటికప్పుడు కేంద్ర కార్యాలయం నుంచి పర్యవేక్షించేందుకు వార్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కూటమి నాయకులంతా కలసికట్టుగా పార్టీ అభ్యర్థుల ఘన విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవి, జోనల్ కోఆర్డినేటర్లు సుజయకృష్ణ రంగారావు, ఎం.వి సత్యనారాయణ రాజు, దామచర్ల సత్య, మందలపు రవి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో 5, తెలంగాణలో 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు... షెడ్యూల్ విడుదల




అమరావతి: ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో త్వరలో మొత్తం 10 ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. దాంతో, ఏపీలో ఐదు, తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు నేడు షెడ్యూల్ విడుదలైంది. ఏపీలో ఐదుగురు ఎమ్మెల్సీల పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. యనమల రామకృష్ణుడు, జంగా కృష్ణమూర్తి, డి.రామారావు, పి. అశోక్ బాబు, తిరుమలనాయుడు పదవీకాలం వచ్చే నెలతో ముగియనుంది. తెలంగాణలో సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, మీర్జా రియాజుల్ హసన్, శేరి సుభాష్ రెడ్డి, ఎగ్గె మల్లేశంల పదవీకాలం కూడా వచ్చే నెలతో ముగియనుంది. ఈ నేపథ్యంలో, ఆయా ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు మార్చి 3న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. మార్చి 10 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. మార్చి 11న నామినేషన్ల పరిశీలన చేపడతారు. నామినేషన్ల ఉపసంహరణకు మార్చి 13 వరకు గడువు ఇచ్చారు. మార్చి 20న ఎన్నికలు నిర్వహించనున్నారు. ఓట్ల లెక్కింపు కూడా మార్చి 20న పోలింగ్ ముగిశాక సాయంత్రం 5 గంటల నుంచి చేపడతారు. కాగా, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు.

## ఏపీలో ఇంటిపన్ను, నీటి పన్ను కట్టలేదా ? ఇక షాకులే..!




అమరావతి: ఏపీలో ఎనిమిది నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకునేందుకు మార్గాలు వెతుకుతోంది. ఇదే క్రమంలో రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో పెండింగ్ ఉన్న అన్ని పన్నుల్ని వసూలు చేసేసేందుకు సిద్ధమవుతోంది. ఇందుకోసం ఓ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబోతోంది. ఇందులో అధికారులు ఏమేం చేయాలో పురపాలకశాఖ ఉన్నతాధికారులు ఇవాళ కమిషనర్లకు దిశానిర్దేశం చేశారు.మున్సిపాలిటీల్లో పెండింగ్ పన్నుల వసూళ్లపై అధికారులతో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ సమీక్షించారు. ఇందులో ఆయన రాష్ట్రంలో పెండింగ్ పన్నులపై అధికారులను అడిగి వివరాలు తీసుకున్నారు. అనంతరం వాటి వసూళ్లకు ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని వారిని ఆదేశించారు. ఈ మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చారు.మున్సిపాలిటీల్లో పన్నుల బకాయిల వసూలుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని వారికి తెలిపారు.ఆస్తి పన్ను,ఖాళీ స్థలాల పన్ను వసూళ్లు తక్కువగా ఉండటంతో మున్సిపాలిటీలకు భారీగా ఆదాయం లోటు ఏర్పడిందని సురేశ్ కుమార్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు పన్నులు చెల్లించని ఖాళీ భూముల యజమానులకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి మున్సిపాలిటీ లో పెండింగ్ పన్నుల జాబితా ప్రకటించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అత్యధిక పన్ను వసూలు చేసిన మున్సిపల్ కమిషనర్లకు నగదు పురస్కారాలు,ఇతర ప్రోత్సాహకాలు అందిస్తామని ఆయన తెలిపారు. దీంతో త్వరలోనే ఈ స్పెషల్ డ్రైవ్ ప్రారంభం కానుంది.

## 11 స్థానాల్లో గెలిచి ప్రతిపక్ష హోదా కోరడం హాస్యాస్పదం: అచ్చెన్నాయుడు



అమరావతి: హాజరు వేయిం చు కుని వెళ్లడానికే వైసీపీ అధినేత జగన్, ఆయన ఎమ్మెల్యేలు అసెం బ్లీకి వచ్చినట్లుందని మంత్రి అచ్చె న్నాయుడు తీవ్ర విమర్శలు చేశా రు. సోమవారం ఉదయం సభకు వచ్చిన వైసీపీ ఎమ్మెల్యేలు పది ని మిషాలు కూడా ఉండకుండానే బాయ్ కాట్ చేసి వెళ్లిపోవడాన్ని తప్పుబట్టారు. సభలో ప్రజా సమస్య లపై వారు మాట్లాడతారని తాము భావిం చామని మంత్రి తెలిపారు. అయితే, వైసీపీ ఎమ్మెల్యేల తీరు అ టెండెన్స్ కోసమే, సభ్యత్వం పోతు ందేమోననే ఆందోళనతోనే వచ్చిన ట్లుగా ఉందని విమర్శించారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వ స్తామని డిమాండ్ చేయడంఎ క్క డా చూడలేదని ఆయన అన్నా రు. కేవలం పదకొండు సీట్లు గెలు చు కున్న పార్టీ ప్రతిపక్ష హోదా అడ గడం హాస్యాస్పదంగా ఉందని మ ంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యానిం చారు. ఆ పార్టీలోని సీనియర్ నేత లు కూడా జగన్‌కు మద్దతు పల క డం దురదృష్టక రమని అన్నారు. అ వినీతి,అబద్ధాల పునాదులపై వైసీపీ పుట్టిందని, గతంలో చెప్పిన అవా స్తవాలనే మళ్లీ చెబుతున్నారని ఆ రోపించారు. అబద్ధాలు చెప్పి ప్రజ లను మభ్యపెడు తున్నారని మంత్రి అచ్చెన్నాయు డుఆగ్రహంలవ్యక్తం చేశారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# మోటుపల్లి వీరభద్ర స్వామి దేవస్థానం అభయ శాసనాల భద్రత



రాయల్ జర్నలిజం,బాపట్ల, ఫిబ్రవరి 24 : కాకతీయులు, చోళ్ల రాజుల నాటి అభయ శాసనాల భద్రత కొరకు మోటుపల్లిని పర్యాటక రంగంగా అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. మోటుపల్లిలోని వీరభద్రేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధిపై సంబంధిత అధికారులు, ఎన్జీవోలతో సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు.కాకతీయ గణపతి దేవుని అభయ శాసనం, అన్న పోతారెడ్డి అభయ శాసనం, ప్రౌఢ దేవరాయల అభయ శాసనాలను భద్రపరుస్తామని కలెక్టర్ చెప్పారు. ఇందుకోసం దేవాలయం సమీపంలో మ్యూజియం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ ప్రాంతంలో శ్రీకృష్ణదేవరాయులకు ముందు కొండవీటి రాజుల శాసనాలు, కాకతీయుల నాటి శాస నాలు వెలుగులోకి వచ్చాయన్నారు. తవ్వకా లలో 13 చారిత్రాత్మక పంచ లోహ విగ్రహాల లభ్యం కాగా వాటిని విజయవాడ హైదరాబాద్ లోని నాంపల్లి స్టేట్ మ్యూజియంలో భద్రపరిచి విషయాలను ఆయన వివరించారు. వాటిని తప్పించే దుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే విజయవాడలోని బాపూ మ్యూ జి యం లో భద్రపరిచిన వీరభద్ర స్వామి విగ్రహాన్ని మో టుపల్లకి తెప్పి స్తామ న్నారు .మోటుపల్లి దేవస్థా నంలో తమిళనాడు, సం స్కృతంలో లిఖితమైన అభయ శాసనాలను తెలుగులోకి అనువా దించి రాళ్లపై చెక్కిస్తామని కలెక్టర్ తెలి పారు. చారిత్రాత్మక సంపదను భద్రప రచడం, ప్రజలందరూ సందర్శించేలా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామ న్నారు. పురావస్తు శాఖ పరిశోధకు ల సహకారంతో పనులు చేయాలన్నారు.



ఈ పనులను ఎన్జీవోల సహకారంతో తక్షణమే ప్రారంభి ంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. శతాబ్దాల క్రితం సముద్ర వర్తకంపై రాజులు తీసుకున్న నిర్ణయాలు, బీమా సౌకర్యాలు, విధించిన పన్నులు వసూలపై ఆనాటి రాజుల శాసనాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు.ఈ సమావేశంలో చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, పురావస్తు శాస్త్రవేత్త జ్యోతి చంద్రమౌళి, మోటుపల్లి హెరిటేజ్ సొసైటీ కార్యదర్శి దశరథ రామిరెడ్డి, సభ్యులు ఓటుకూరి శ్రీమన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ కై నిరసన ధర్నా

కాకినాడ రాయల్ జర్నలిజంఫిబ్రవరి 24 : కూటమి ప్రభుత్వం ఆప్కాస్ ను రద్దుపరిస్తే మున్సిపల్ శాఖకే ఆ బాధ్యత వహించాలని, వీటిని ప్రైవేట్ వ్యక్తులకు, బడా కంపెనీలకు వారి ఏజెన్సీలకు అప్పచెప్పదామనే మంత్రి వర్గ సభ్యుల అభిప్రాయాలు పత్రికల్లో ప్రకటించడంపై ఏపీ మున్సిపల్ వర్కర్ల్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దసలవారీ వారి పోరాటాలకు పిలుపునివ్వడం జరిగింది. దీనిలో భాగంగా కాకినాడ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం యూనియన్ ప్రధాన కార్యదర్శి తుపాకల లక్ష్మీనారాయణ అధ్యక్షతన కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా జరిగింది. ఈ నిరసన ధర్నాకు ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్డీఏ కూటమిప్రభుత్వం ఆప్కాస్ ను రద్దుపరిస్తే మున్సిపల్ శాఖ కి ఆ బాధ్యతలు అప్పగించాలని, కనీస వేతనలు 35000 చెల్లించాలని, మున్సిపల్ ఉద్యోగ కార్మికుల వేతనాలు చెల్లింపు, పనులు అప్పగింత నిర్వహణ, సాంఘిక భద్రత మున్సిపల్ శాఖకే పూర్తి బాధ్యతలు ఉండాలని, ప్రైవేట్ కంపెనీ ఏజెన్సీలకు అప్పగించొద్దని ప్రసాద్ డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ పాశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ తక్షణమే పర్మినెంట్ చేయాలని ఈ నిరసన ధర్నా చేపడుతున్నామని ఆయన అన్నారు.కార్మికులకు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్లో ఎన్కోస్మెంట్ మరియు మూడు డిఏలు తక్షణమే విడుదల చేయాలని, ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలు పెంపుకే గత సమ్మెలో నాటి ప్రభుత్వంతో అంగీకారమైన అగ్రిమెంట్ మేరకు వేతనాలు పెంచాలని, జనాభా ప్రతిపదికన కార్మికులను పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని కార్మికులకువర్తింంచాలని, 15 సంవత్సరాలుగా స్కూల్ స్వీపర్ల వేతనాలు పెంచలేదని, తక్షణమే వారికి వేతనాలు పెంచాలని, ఏడాది కాలంగా పెండింగ్లో ఉన్న మరణించిన రిటైర్మెంట్ కార్డు ప్రస్థానంలో వారి కుటుంబ సభ్యులకు పనులు అవకాశం కల్పించాలని, రెగ్యులర్ ఉద్యోగ, కార్మికుల వలె కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల ఉద్యోగ కార్మికుల రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, కాకినాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ లో పనిముట్లు కొడతా తీర్చాలని, బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని, అన్ని సర్కిల్లో ఇన్చార్జిలతో కాకుండా పర్మనెంట్ ఇన్స్పెక్టర్ల



నియమించాలని, ధర్నా అనంతరం కమిషనర్ కి వినతిపత్రం అందజేయడం జరిగిందని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు సింహాచలం, బంగారు రాజేష్, బొబ్బిలి ఈశ్వరరావు, నిమ్మకాయల ఈశ్వరరావు, ధనాల శీను, సింగంపల్లి రమణ, రాయలపూడి వెంకటరావు, వడ్డాది శ్రీను, బంగారు దుర్గ, జనిపల్లి అప్పన్న, లక్ష్మణ్, ఏ సుబ్రహ్మణ్యం తదితర సర్కిల్ లీడర్స్ పారిశుద్ధ్య కార్మికులు అధిక స్థాయిలోపాల్గొన్నారు

# విద్యార్థుల బంగారు భవితకు ప్రాథమిక విద్యే పునాది



అమలాపురం రాయల్ జర్నలిజంఫిబ్రవరి 24 : ఉన్నత విద్యకు 10వ తరగతి తొలి మెట్టని విద్యార్థుల బంగారు భవితకు ప్రాథమిక విద్యే పునాదని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి సోమవారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్ణయించే పదో తరగతి పరీక్షలను ధైర్యంగా ఎదు ర్కొనేలా విద్యార్థులను సన్నద్ధం చేయడంతో పాటు వివిధ సబ్జెక్టుల్లో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధపెట్టి నూరు శాతం ఫలితాలు సాధిం చేందుకు కృషిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రస్తుతం నేర్చుకున్న విషయాలు ఇప్పటి పరీక్షలకే కాకుం డా జీవితాంతం ఉపయో గపడతాయని సూచిం చారు. ప్రభుత్వ పాఠ శాలల్లో చదువుకునే ఎందరో తమ మేధస్సు తో నిత్యం నేర్చుకోవాల నే తపనతో ప్రశ్నిస్తూ, నేర్చుకుంటూ ఉన్నత స్థానాలకు ఎదిగారని. అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి, ఇష్ట పడి చదవాలన్నారు. విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యేందుకు సుమారు 15 రోజులు వ్యవధి మాత్రమే ఉందని ఈ సమయం ఎంతో కీలక మైనదన్నారు. ఉపాధ్యా యులు ఆత్మపరిశీలన నిబద్ధతతో విద్యార్థులపై దృష్టిపెట్టి పరీక్షలకు సన్నద్ధం చేస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నా రు. తద్వారా ఉత్తమ ఉపాధ్యాయులుగా విద్యార్థుల తల్లిదండ్రు లలో గౌరవం పొంది పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిన వారవు తారన్నారు. విద్యార్థి సమాజంలో ఉత్తమ పౌరుడిగా ఎదగాలంటే తల్లిదండ్రుల కంటే అధిక బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పేది పదవ తరగతి పరీక్షలేనన్నారు. పదవ తరగతి పరీక్ష పాస్ అయితే ఉన్నత చదు వులు చదివేందుకు మార్గం సుగమం అవు తుందని లేదంటే విద్యార్థి జీవితమే చదువు లేని వాడిగా మిగిలిపోతుం దని విషయాన్ని గుర్తించి ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పదో తరగతి పరీక్షల్లో మొదటి గ్రేడ్ లో ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. సబ్జెక్టు ఉపాధ్యాయులు ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి అర్థమ య్యే రీతిలో బోధించి పరీక్షలను ఎదుర్కొనేం దుకు సన్నద్ధం చేయాల న్నారు. పరీక్షలకు హాజ రయ్యే పద్ధతి, ప్రశ్నలకు సంబంధించి జవాబు వ్రాసే విధానం వంటి విషయాలను విద్యార్థు లకు సూచించేలా ఉపా ధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ఒత్తిడిని తట్టుకుని పరీక్షలను ప్రశాంతంగా వ్రాసేవిధంగా అన్ని విధాల విద్యార్థులను ప్రోత్సహించి నూరు శాతం ఫలితాలను సాధించేందుకు ప్రణాళిక తో ముందుకు వెళ్లాలన్నారు. పాఠశాలలో విద్యా ర్థులకు ప్రత్యేక తరగతు లు నిర్వహించాలన్నారు. విద్యార్థులు ఆత్మన్యూన తా భావాన్ని వీడి ఆత్మ స్థైర్యంతో విజయ పథం వైపు సాగేలా విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపేందుకు ప్రేరణ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో కృషి చేసి, ఆత్మస్థైర్యంతో ముంద డుగు వేస్తే విజయాలు సొంతమవుతాయన్నా రు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ప్రశ్నకు సమాధానం రాయగలిగే విధంగా ప్రత్యేక శిక్షణ అందించడమే ప్రేరణ ప్రధాన లక్ష్యమన్నారు. విద్యార్థులు పరీక్షలలో మెరుగైన ప్రతిభను కనబరిచేలా చైతన్య పరచాలన్నారు అన్ని సబ్జెక్టులపై అధిక మార్కులు సాధించేలా మెల కువలను ఉపాధ్యాయులు నేర్పించాలన్నారు

**తల్లిదండ్రుల యొక్క పాత్ర**

తల్లిదండ్రులు పిల్లలను అనవసర ఆందోళనలకు గురి చేయవద్దన్నారు.. పిల్లలపై శక్తికి మించిన భారాన్ని మోపవద్దన్నా రు. మార్కులు అతిగా రావాలని ఇబ్బంది పెట్టవద్దన్నారు. చదివే వాతావరణం, కుటుంబ ప్రశాంతత, ఏకాగ్రత పెంచే సౌకర్యాల కల్పన చేయడం మరువ రాదన్నారు. పిల్లల శక్తి సామర్థ్యాలను తెలుసు కొని వారికి మార్గనిర్దేశనం చేయాలన్నారు పరీక్షలు అంటే బ్రహ్మ విద్య కాదని, నీ జ్ఞాపక శక్తికి ఒక పరీక్ష ని, దాంతోనే జీవితం ముడి పడి ఉందనే భావనలను చెరిపేస్తూ, జీవితాంతం ఒకదాని తర్వాత మరొక పరీక్ష ఉంటుందని తెలుసు కోవాలన్నారు పరీక్షలే జీవితం కాదని, జీవితం లో పరీక్షలు ఒక చిన్న భాగమని పిల్లలకు ధైర్యం నూరిపోయాలన్నారు. వారి ఎదుగుదలకు మన అవసర చేయూతను అందించాలన్నారు

# అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

రాయల్ జర్నలిజం,బాపట్ల, ఫిబ్రవరి 24 : ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ లో పాల్గొని, అందరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్,స్వీప్ నోడల్ అధికారి పద్మ పిలుపునిచ్చారు.. సోమవారం స్వీప్ మరియు ఎన్నికల నిఘా వేదిక ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో ఓటర్ల చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రజాస్వామ్యం పరిడవిల్లుతుందని నోడల్ అధికారి పద్మ తెలిపారు. ఓటు హక్కు వినియోగం లో పలు జాగ్రత్తలు పాటించాలని, చిన్న పొరపాటు చేసినా, ఓట్లు మురిగిపోయే ప్రమాదం ఉందని, ఓటర్లు తమ ప్రథమ ప్రాధాన్యత ఓటు ను తప్పనిసరిగా వేయాలని కోరారు. ఈ ర్యాలీలో వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు ఆచార్య రవి బాబు, డాక్టర్ విజయ కుమార్, డాక్టర్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకొనువారు.... తప్పనిసరిగా ఒక్క ఐ డీ ఉండాలి



రాయల్ జర్నలిజం ( కాకుమాను) ఈనెల 27వ తేదీన జరగనున్న పట్టభద్రులు ఎన్నికలు సందర్భంగా మండల కేంద్రం కాకుమాను ఎన్నికల కేంద్రాన్ని మండల తహసిల్దార్ బి వెంకటస్వామి, ఎంపీడీవో యుగ కీర్తి, కాకుమాను ఎస్ఐ ఏక్ నాథ్ ల బృందం సోమవారం ఎన్నికల కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ బి వెంకటస్వామి తమ ఓటు హక్కును వినియోగించుకుని వారు తప్పనిసరిగా ప్రభుత్వం గుర్తింపు పొందిన కార్డుతో హాజరుకావాలని కోరారు. 27వ తేదీ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరగనున్నట్లు ఆ సమయంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లోని వసతులను పరిశీలించారు.

# కుప్పంలో ప్రశాంతంగా జల్లికట్టు



రాయల్ జర్నలిజం కుప్పం ఫిబ్రవరి 24 :కుప్పం మండలంలోని మల్లనూరు గ్రామంలోని జల్లికట్టు ప్రశాంతంగా కొనసాగింది. భారీ బహుమతులతో జల్లికట్టు నిర్వహించగా పాల్గొనేందుకు భారీగా ఎద్దులను నలుమూల గ్రామాల నుండి తీసుకొచ్చారు. ఈ జల్లికట్టులో యువతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కుప్పం పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ జల్లికట్టును చూడడానికి కుప్పం నియోజకవర్గం నుంచి భారీగా జనం తరలివచ్చారు.

# లక్ష్మణరావు కు మద్దతుగా కాకుమాను లో ప్రజాసంఘాల ప్రచారం



రాయల్ జర్నలిజం (కాకుమాను): ఫిబ్రవరి 27 న జరగనున్న ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎలక్షన్స్ లో పోటీ చేస్తున్న, అన్ని ప్రజా సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావు ను గెలిపించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని కొమ్మూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఉద్యోగులు, ప్రజల సమస్యల మీద నిరంతరం మండలి లోనూ, ప్రజా వేదికలపై తన గళాన్ని వినిపించే లక్ష్మణ రావు కు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మన ప్రాంత సమస్యలు గుంటూరు ఛానల్ పొడిగింపు, నల్లమడ వాగు ఆధునీకరణ, ఇతర సమస్యలపై చేస్తున్న ప్రజా పోరాటాలకు లక్ష్మణరావు మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. సామాన్య ప్రజల గొంతుక లక్ష్మణరావు గెలుపుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు దొప్పలపూడి రమేష్, కొత్త వెంకటశివరావు,దేవరకొండ శ్రీనివాసరావు, బి ప్రసాద్ , బి శ్రీనివాస్ రెడ్డి, కే కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# ఎమ్మెల్సీ బరిలో అభ్యర్థులతో సమావేశం

## పోలింగ్ ప్రక్రియకు సహకరించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సూచన



**ఏలూరు,**రాయల్ జర్నలిజం :ఉమ్మడి తూర్పు- పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నిక సంబంధించి సోమవారం ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోటీల్లో నిలిచిన అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 27వ తేదీ గురువారం జరిగే పోలింగ్ ప్రక్రియ అంతా సజావుగా జరిగేందుకు అభ్యర్థులు సహకరించాలని కోరారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి అధికారి యంత్రాంగం చేసిన ఏర్పాట్లను, సూచనలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అభ్యర్థులకు వివరించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందన్నారు. ఈనెల 27వ తేదీ గురువారం ఉదయం 8 గం. నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే పోలింగ్ ప్రక్రియలో 3,14,984 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని ఇందుకు 456 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. ఏలూరు జిల్లాలో 42,282 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించు కునేందుకు 66 పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేశామన్నారు. ఈనెల 25 సాయంత్రం 4 గంటల అనంతరం అభ్యర్థులు ప్రచారం చేసుకోవడం ముగుస్తుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకునే వారు పోస్టుద్వారా రిటర్నింగ్ అధికారి వారు సరఫరాచేసిన కవర్ తో మాత్రమే పంపాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు సమీపంలో ఉన్న మద్యం దుకాణాలను, బార్లను ఈనెల 25 సాయంత్రం 4 గంటల నుంచి 27 సాయంత్రం 4 గంటల వరకు డ్రై డేగా పాటించి తప్పనిసరిగా మద్యం దుకాణాలను మూసిఉంచాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామన్నారు. పోలింగ్ ప్రక్రియ అనంతరం బ్యాలెట్ బాక్సులను పెదపాడు మండలం వట్లూరులోని సిఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలోని స్ట్రాంగ్ రూం లో భద్రపర్చడం జరుగుతుందన్నారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఓట్ల లెక్కింపుకు 28 టేబుల్స్, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు ఒక టేబుల్ కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో పోటీచేయుచున్న అభ్యర్థులు తమ కౌంటింగ్ ఏజెంట్ల నియామకాన్ని ఈనెల 25కల్లా జాబితా అందిస్తే అనంతరం పోలీసు విచారణ చేపట్టి పాస్ లు జారీచేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి. విశ్వేశ్వరరావు, పలువురు అభ్యర్థులు, వారి ఏజెంట్లు పాల్గొన్నారు.



# తొలి ప్రాధాన్యత ఓట్లతోనే..

# కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలవాలి..!

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీనేతలతో మంత్రి లోకేష్ సమీక్ష



**అమరావతి,**రాయల్ జర్నలిజం : ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తొలి ప్రాధాన్యత ఓట్లతోనే కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీతో ఘన విజయం సాధించాలని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ సీనియర్ నేతలతో మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసంలో సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ, ప్రచారానికి అతితక్కువ సమయం మాత్రమే ఉండటంతో టెక్నాలజీ వినియోగం ద్వారా ప్రతిఓటరును అభ్యర్థించాలని అన్నారు. ఎన్నికల ముందురోజు శివరాత్రి పండుగ నేపథ్యంలో ప్రతి ఓటరు పోలింగ్ బూత్ లకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకునేలా ఇన్ చార్జి మంత్రులు, శాసనసభ్యులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఎన్నికల రోజు పరిస్థితిని ఎప్పటికప్పుడు కేంద్ర కార్యాలయం నుంచి పర్యవేక్షించేందుకు వార్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కూటమి నాయకులంతా కలసికట్టుగా పార్టీ అభ్యర్థుల ఘన విజయానికి కృషిచేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవి, జోనల్ కోఆర్డినేటర్లు సుజయకృష్ణ రంగారావు, ఎం.వి సత్యనారాయణ రాజు, దామచర్ల సత్య, మందలపు రవి తదితరులు పాల్గొన్నారు.

### బడ్జెట్ సమావేశాల్లో..

# కార్యదర్శులు అసెంబ్లీలో అందుబాటులో ఉండాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



**అమరావతి,**రాయల్ జర్నలిజం :బడ్జెట్ సమావేశాలు జరుగుచున్న సమయంలో అసెంబ్లీలో సంబందిత శాఖల కార్యదర్శులు తప్పని సరిగా అందుబాటులో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. ప్రస్తుతం బడ్జెట్ సమావేశాలు జరుగుచున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పలు ఆదేశాలు జారీ చేశారని వాటిని కార్యదర్శులు అందురూ తప్పని సరిగా పాటించా లన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయం సి.ఎస్. సమావేశ మందిరం నుండి అన్ని శాఖల కార్యదర్శులు, ప్రిన్సిఫల్ కార్యదర్శులు, స్పెషల్ సి.ఎల్.లతో ఆయన వర్చువల్ సమావేశం నిర్వహించి బడ్జెట్ సమావేశాల నిర్వహణకు సంబందించి పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, బడ్జెట్ సమావేశాల నిర్వహణకు సంబందించి సమగ్ర సమాచారాన్ని ముందుగానే మంత్రులకు అందజే యాలన్నారు. అంశాల వారీగా గత ప్రభుత్వంలో తీసు కున్న చర్యలు మరియు ప్రస్తుత ప్రభుత్వ హయాంలో తీసుకుంటున్న చర్యలను స్పష్టంగా తెలిపే సమగ్ర సమాచారాన్ని మంత్రులకు ముందుగానే అందజేయాలని సూచించారు. ఇందుకు సంబందించి శాఖల వారీగా ఉన్న నోడల్ అధికా రులను ముందుగానే అప్రమత్త పర్చాలన్నారు. సమావేశాలు నిర్వహించే సమయంలోనే స్టార్డు మరియు అన్ స్టార్డు ప్రశ్నలకు అన్నింటినీ సవివరమైన సమాదా నాలు మంత్రులు ఇచ్చే విధంగా వారి తగిని సమాచారాన్ని ఆయా శాఖల కార్యదర్శులు ముందు రోజే అందజే యాలన్నారు. సమావేశాల సమయంలో ఆర్జిత శెలవులు, విదేశీ పర్యటన శెలవులు ఎవ్వరికీ మంజూరు చేయవద్దని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. అన్ని శాఖల కార్యదర్శులు, ప్రిన్సిఫల్ కార్యదర్శులు, స్పెషల్ సి.ఎస్.లు ఈ సమావేశంలో వర్చ్యువల్ గా పాల్గొన్నారు.

# ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్ కు రూ.10 లక్షలు విరాళం



**తిరుమల,**రాయల్ జర్నలిజం : హైదరాబాద్ కు చెందిన భక్తుడు శ్రీనివాసులు రెడ్డి టిటిడి ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్ కు రూ.10 లక్షల విరాళాన్ని సోమవారం అందించారు. ఈ మేరకు డిడిని టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి కి తిరుమలలోని అదనపు ఈవో కార్యాలయంలో అందించారు. గతంలో టీటీడీలోని వివిధ పథకాలకు సదరు దాత శ్రీనివాసులు రెడ్డి రూ. 30 లక్షలను విరాళంగా అందజేశారు. ఈరోజు ఇచ్చిన రూ.10 లక్షలతో కలిపి మొత్తంగా శ్రీవారికి రూ. 40 లక్షలు అందించినట్లు అయింది. విరాళంగా అందించిన దాత శ్రీనివాసులు రెడ్డిని అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి అభినందించారు.

# పోలింగ్‌కు సర్వసన్నద్ధం కావాలి

## ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించుకోవాలి



**ఏలూరు,**రాయల్ జర్నలిజం ఉమ్మడి తూర్పు- పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి ఈనెల 27వ తేదీన జరుగనున్న పోలింగ్ ఏర్పాట్లకు సంబంధిత అధికారులు సర్వసన్నద్ధం కవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. సోమవారం సాయంత్రం స్థానిక గౌతమీ సమావేశ మందిరంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్ల,ఎన్నికల నిర్వహణ సంసిద్ధతపై జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డితో కలిసి కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలన్నారు. చెక్ లిస్టు ప్రకారం ఎన్నికల సామాగ్రి పంపిణీ పకడ్బందీగా జరగాలని ఒకటికి రెండుసార్లు అన్ని పరిశీలిం చుకోవాలన్నారు. ఇప్పటికే పోలింగ్ సిబ్బందికి రెండు విడతల శిక్షణ అందించడం జరిగిందన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీ, వెబ్ కాస్టింగ్, స్ట్రాంగ్ రూం ఏర్పాట్లను కలెక్టర్ సమీక్షించారు. రిసెప్షన్ సెంటర్ వద్ద మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలన్నారు. అగ్నిమాపక ఎక్యూప్ మెంట్ ను కూడా అందుబాటులో ఉంచాలన్నారు. స్ట్రాంగ్ రూం కు మూడు అంచెల భద్రత ఏర్పాటు చేయాలన్నారు. ఓటు వేయ డంపై కూడా ఓటర్లకు అవగాహన కలిగించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్లకు సంబంధించి రోజూవారీ వచ్చే పోస్టల్ బ్యాలెట్లను ఎప్పటికప్పుడు స్ట్రాంగ్ రూంలో భద్రపర్చాలన్నారు. పోలింగ్ సిబ్బంది నియామకాలను మరోసారి పరిశీలించుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు ఉంటే 1950 నెంబరుకు తెలియప ర్చవచ్చన్నారు. మద్యం, నగదుపంపిణీ వంటి చర్యలకు పాల్పడితే సమాచారం అందించాలన్నారు. ఈఎన్నికలకు సంబంధించి 456 పోలింగ్ కేంద్రాలకు 71 జోన్లకు జోనల్ అధికారులను, 99మంది రూట్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. ఏలూరు సిఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో రిసెప్షన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అక్కడ ఎన్నికల సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ ఎన్. సూర్యచంద్రరావు తోపాటు పలువురు ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.



# అశ్వవాహనంపై కల్కి అలంకారంలో శ్రీ పద్మావతి అమ్మవారు



**తిరుపతి,(**రాయల్ జర్నలిజం :తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని శ్రీ పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి 7 గంటలకు అమ్మవారు కల్కి అలంకారంలో అశ్వవాహనంపై దర్శనమిచ్చారు. అశ్వం వేగంగా పరిగెత్తే అందమైన జంతువు. అందుకే ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా అభివర్ణిస్తున్నాయి. పరమాత్ముడైన హరి పట్టపురాణి అలమేలుమంగ అశ్వవాహన సేవను దర్శించిన భక్తులకు కలిదోషాలను తొలగిపోతాయని విశ్వాసం.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ పుష్పలత, ఆలయ అర్చకులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శంభో శంకర.. ఈ ఆలయంలో జోలెపట్టి వేడుకుంటే ఎంతటి కష్టాలైనా తొలగిపోతాయి!



హైదరాబాద్: మన దేశంలో శివుడు ఆలయాలు తూర్పాభిముఖంగానే ఉంటాయి. అయితే రెండు ప్రదేశాల్లో మాత్రం పశ్చిమాభిముఖంగా వెలసిన శివ లింగాలు ఉన్నాయి. అది ఒకటి వారణాసిలోని విశ్వేశ్వరుడి ఆలయం కాగా, మరొకటి తెలుగు రాష్టమైన తెలంగాణలో ఉండటం మన అదృష్టం. కరీంనగర్ జిల్లా మంథనిలోని బిక్షేశ్వర స్వామి ఆలయంలో శివలింగం పశ్చిమాభిముఖంగా ఉంటుంది. అంతేకాదు ఈ ఆలయంలో ద్వారపాలకునిగా ఆంజనేయుడు ఉండటం మరో చెప్పుకోదగ్గ అంశం. ఇక్కడ బిక్షేశ్వరునికి అభిషేకం చేసి, జోలె పట్టి బిక్ష వేడుకుంటే ఎంతటి కష్టాలైన తొలిగిపోతాయని భక్తులు విశ్వశిస్తున్నారు. సామాన్య భక్తులతో పాటు ఏటా పలువురు ఆధ్యాత్మిక గురువులు, ప్రముఖులు ఇక్కడికి వచ్చి స్వామివారికి మొక్కుల చెల్లించుకుంటారు. తెలంగాణ రాష్టం పెద్దపల్లి జిల్లా మంథని ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న గ్రామం. అంతేకాదు ఇక్కడ ఆధ్యాత్మిక శోభ పరిఢవిల్లుతుంది. గ్రామానికి పడమర ఒక చిన్న సరస్సు ఉంటుంది  తూర్పున అటవీ ప్రాంతం విస్తరించింది. ఉత్తర భాగాన పవిత్ర గోదావరి%% దక్షిణ భాగాన బొక్కలవాగు అని పిలవబడే చిన్న నది వాగీశ్వరి ఉంటుంది. గ్రంథాలలో మంథని " మంత్రపురి " అని చెప్పబడింది. సహస్ర లింగాలు గ్రామమంతా చెల్లాచెదురుగా పడి ఉండటం వలన మంత్రకూట సహస్ర లింగ స్థానం" అని ప్రసిద్ది. మంత్రకూట పదం మంత్రపురముగా మంథెన్నగా మంథెనగా %%. ఆ తర్వాత మంథనిగా స్థిరపడిందని చరిత్రకారులు చెబుతున్నారు. మంథని అంటే మజ్జిగ కుండ అని కూడా చెబుతుంటారు.చాళుక్యులు, కాకతీయులు పాలించిన మంథని పరిసర ప్రాంతాల్లో శిథిలమైన పురాతన దేవాలయాలు, విగ్రహాలు గత వైభవానికి నిదర్శనంగా కనిపిస్తాయి.. దేవాలయాలు దాదాపు 20 పైగా ఉన్నాయి. విగ్రహాలు చిహ్నాలు మాత్రం వేలాదిగా ఉన్నాయి. ఆలయాల్లో కొన్ని ఉనికిని కోల్పోయి చరిత్రగా మాత్రమే మిగిలిపోయాయి. కొన్ని ఆలయాలు అవశేషాలుగా మిగిలి ఉన్నాయి.

# 'పాఠశాల విద్యలో ఒకే యాప్.. బడుల్లో ఏకోపాధ్యాయుల సంఖ్యను తగ్గించాలి' మంత్రి లోకేశ్ ఆదేశం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఏకోపాధ్యాయుల సంఖ్యను క్రమంగా తగ్గించాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ఇప్పుడున్న 45 యాప్‌ల స్థానంలో ఒకే యాప్ తీసుకురావాలని అన్నారు. ఇటీవల పాఠశాల విద్య, సమగ్ర శిక్షా అభియాన్‌పై నిర్వహించిన సమీక్షలో మంత్రి ఈ మేరకు మాట్లాడారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధన, హాజరు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై ఎక్కువ సమయం కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెద్ద పాఠశాలల్లో ఎస్టేట్ మేనేజర్ల లాంటి వ్యవస్థను తీసుకురావాలని అధికారులకు సూచించారు. క్లస్టర్ స్థాయిలో సీఆర్పీలను వినియోగించుకోవాలని, పాఠశాల విద్యాశాఖకు సంబంధించి అన్ని అంశాలూ ఏకీకృతం చేసేలా ఒకే డ్యాష్‌బోర్డును రూపొందించాలన్నారు.మంత్రి నుంచి క్షేత్రస్థాయి వరకు లాగిన్‌లు రూపొందించాలని సూచించారు. అలాగే జీఓ-117 ఉపసంహరణ తర్వాత ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను గరిష్ఠ స్థాయిలో ఏర్పాటు చేసి, తరగతికి ఒక టీచర్ చొప్పున కేటాయించాలన్నారు. క్రమంగా ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య తగ్గేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు అందేలా చర్యలు తీసుకోవాలని, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కంప్యూటర్ ల్యాబ్, స్టెమ్ ల్యాబ్‌లు, లైబ్రరీలు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

ఫిబ్రవరి 28 నుంచి డీఎస్సీ కొత్త టీచర్లకు శిక్షణ: పాఠశాల విద్యాశాఖ

తెలంగాణ రాష్ట్రంలో గత ఏడాది అక్టోబరులో డీఎస్సీ ద్వారా నియమితులైన ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఫిబ్రవరి 28వ తేదీ నుంచి శిక్షణ ఇవ్వాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఎస్‌జీటీలకు 28 నుంచి మార్చి 3వ తేదీ వరకు మూడు రోజులు, స్కూల్ అసిస్టెంట్లకు మార్చి 4 నుంచి 6 వరకు, స్పెషల్ ఎడ్యుకేటర్లకు మార్చి 10 నుంచి 12వ తేదీ వరకు శిక్షణ ఇస్తారు. ఈ మేరకు స్కూల్ ఎడ్యుకేషన్ యాప్, పరీక్షలు, విద్యా ప్రమాణాలు, యూడైస్, డిజిటల్ పాఠాలు తదితర 11 అంశాలపై మొత్తం 8 వేల మంది టీచర్లకు శిక్షణ ఇవ్వనున్నారు.

# రంగంలోకి ర్యాట్ హోల్ మైనర్స్.. అసలేంటి విధానం..?



హైదరాబాద్: నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ప్రభుత్వం ర్యాట్ హోల్స్ మైనర్స్‌ను రంగంలోకి దించింది. ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న ఆరుగురు మైనర్లు కాసేపట్లో రెస్క్యూ ప్రారంభించనున్నారు. 2023లో ఉత్తరాఖండ్ సిల్కియారా సొరంగంలో 41మంది కార్మికులు చిక్కుకోగా 17 రోజులు ప్రయత్నించినా అధికారులు బయటికి తీసుకురాలేకపోయారు. చివరికి ఈ ర్యాట్ హోల్ మైనర్లు ఒక్కరోజులోనే వారిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించటం లేదు. గత రెండ్రోజులుగా 8 మంది బాధితులు సొరంగంలోనే ఉండిపోయారు. వారు ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నారో కూడా తెలియటం లేదు. ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి, హైడ్రా టీంలు రెస్క్యూ చేపట్టినా ఫలితం లేకుండా పోయింది. టన్నెల్ లోపల భారీగా బురద, నీరు ఉండటంతో బాధితుల వద్దకు వెళ్లటం కష్టంగా మారింది. దీంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సొరంగంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ర్యాట్ హోల్స్ మైనర్స్‌ను రంగంలోకి దించింది. ఆదివారం రాత్రి ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న ఆరుగురు మైనర్లు కాసేపట్లో టన్నెల్ వద్దకు చేరుకోనున్నారు. అనంతరం రెస్క్యూ ఆపరేషన్ చేపట్టనున్నారు. ర్యాట్ హోల్స్ మైనర్స్ ద్వారా బాధితులను బయటకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని అధికారులు చెబుతున్నారు.

ర్యాట్ హోల్ మైనర్స్ విధానం ఏంటి..?

ర్యాట్ హోల్ మైనింగ్ అనేది అత్యంత ప్రమాదకరమైన విధానం. భారీ బొగ్గు గనుల నుంచి బొగ్గును వెలికి తీయడానికి సమాంతరంగా సన్నని గుంతలు తవ్వే విధానాన్నే ర్యాట్ హోల్ మైనింగ్ అని అంటారు. సింపుల్‌గా, అర్థం అయ్యేలా చెప్పాలంటే ఎలుకలు రంధ్రం చేసే విధంగా అన్నమాట. భూగర్భంలో లోతుకు ఇరుకైన గుంతలను తవ్వడాన్నే ర్యాట్ హోల్‌గా చెబుతుంటారు. నాలుగు అడుగుల వెడల్పుతో మాత్రమే ఉండే ఈ మార్గంలో ఒక్క మనిషి మాత్రమే పట్టేంత స్థలం ఉంటుంది. ఈ విధానం ద్వారా భూమి పైనుంచి లేదా సమాంతరంగా సన్నని మార్గాన్ని లోతుకు ఏర్పాటు చేసుకొని.. గనుల్లో బొగ్గు పొరను చేరుకున్న తర్వాత దాన్ని బయటకు తీసేందుకు సొరంగ మార్గాన్ని ఏర్పాటు చేసుకుంటారు. ప్రత్యేక పనిముట్లతో చేతుల ద్వారానే ఈ విధానంలో తవ్వకాలు చేపడతారు. రోప్‌లు, నిచ్చెనల సాయంతో కొద్ది కొద్దిగా తవ్వుకుంటూ లోపలికి చేరుకుంటారు.2023లో ఉత్తరాఖండ్ సిల్కియారా సొరంగంలో ప్రమాదం చోటు చేసుకోగా.. ఈ విధానంతోనే కార్మికులను రక్షించారు. 41మంది కార్మికులు 17రోజుల పాటు సొరంగంలో చిక్కుకోగా.. ఈ ర్యాట్ హోల్ మైనర్లు కేవలం ఒక్కరోజులోనే వారిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఇప్పుడిదే విధానంతో ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. కాసేపట్లో బాధితులు చిక్కుకున్న ప్రాంతంలో భూమి పైపొర నుంచి ర్యాట్ హోల్ విధానంలో మైనర్లు రెస్క్యూ ప్రారంభించనున్నారు. ఈ విధానంతో బాధితులు సురక్షితంగా బయటపడాతరని అధికారులు భావిస్తున్నారు.

# ఇలా చేస్తే బావుంటుంది, కనీసం రూ.26వేలు.. సీఎం చంద్రబాబుకు షర్మిల సలహాలు



అమరావతి :రాష్టంలో రైతుల్ని ఎర్రబంగారం ఏడిపిస్తోందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. మిర్చి పంట నష్టాల ఘాటుకు రైతన్న ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడికి పెట్టిన పైసలు రాక అడ్డికి పావుషేరు కింద అమ్ముకుంటూ రైతు కన్నీళ్లు పెడుతున్నారని చెప్పారు. క్వింటాకు రూ. 15 వేల నష్టంతో అమ్ముకుంటుంటే.. అండగా నిలవాల్సిన కూటమి ప్రభుత్వం .. మిర్చి రైతుల కళ్లలో కారం కొడుతుందని ఆరోపించారు. మిర్చి రైతులకు రూ.11 వేల మద్దతు ధర ఇచ్చి ఉద్ధరించినట్లు గొప్పలు చెబుతున్నారన్నారు. ఆంధ్రప్రదే శ్‌లో మిర్చి రైతుల్ని కూటమి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల. మిర్చి రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం రైతుల కళ్లలో కారం కొడుతోందని మండిపడ్డారు. మిర్చి మాత్రమే కాదు టమాటా రైతులు కూడా ధరలు పడిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని.. వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అన్నారు. ఈ మేరకు ఆమె ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు.'రాష్ట రైతాంగాన్ని ఎర్రబంగారం ఏడిపిస్తోంది. మిర్చి పంట నష్టాల ఘాటుకు రైతన్న ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడు. పెట్టుబడి మందం రాక అడ్డికి పావుషేరు కింద అమ్ముకుంటూ రైతు కన్నీళ్లు పెడుతుంటే.. క్వింటాకు రూ. 15 వేల నష్టంతో అమ్ముకుంటుంటే.. అండగా నిలవాల్సిన చంద్రబాబు గారి కూటమి ప్రభుత్వం మిర్చి రైతుల కళ్లలో కారం కొడుతుంది' అన్నారు షర్మిల.'మిర్చి రైతులకు రూ.11 వేల మద్దతు ధర ఇచ్చి ఉద్ధరించినట్లు కూటమి ప్రభుత్వం గప్పాలు కొడుతుంది. ఎకరాకు లక్షన్నర పెట్టుబడి పెడితే వచ్చే ఆదాయం లక్షన్నర లేదని రైతులు కంటతడి పెడుతున్నారు. కౌలు రైతుకు అదనంగా రూ.50 వేలకు నష్టమే అంటూ అల్లాడుతున్నారు. నిజంగా రాష్ట రైతులపై కేంద్రానికి ప్రేమనే ఉంటే.. వెంటనే మిర్చి పంటకు కనీస ధర రూ.26 వేలుగా ప్రకటించాలి. లేకుంటే రాష్ట ప్రభుత్వం నష్టపోతున్న మిర్చి రైతును ఆదుకొనేలా ధరల స్థిరీకరణ నిధి వెంటనే అమలు చేయాలి. కేంద్రం ఇచ్చే ధరతో పాటు రాష్ట ప్రభుత్వం మిర్చి రైతుకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం' అన్నారు.'మిర్చి రైతు విలవిలలాడుతుంటే టమాట సాగు చేస్తున్న రైతులకు తీరని కష్టాలు వచ్చి పడ్డాయి. గిట్టుబాటు ధర లేక, కనీసం పెట్టుబడి రాక, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరలు పడిపోవడంతో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. మార్కెట్ లో కేజీ టమాట రూ.15 పలుకుతుంటే రైతుకు కిలో మూడు, నాలుగు రూపాయలు కూడా దక్కడం లేదు. ఎకరాకు రెండున్నర లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టిన చోట 50 వేల మందం కూడా ఆదాయం లేదంటే టమాటా రైతుకు ఎంత అన్యాయం జరుగుతుందో అర్థం అవుతుంది. వెంటనే టమాటా రైతును ఆదుకోవాలని, టమాటా ధరలు పడిపోకుండా తగు చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని రాష్ట కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది' అంటూ ట్వీట్ చేశారు.'గ్రూప్-2 మెయిన్స్ కి అర్హత సాధించిన 92,250 మంది అభ్యర్థుల తరుపున కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. 2023 డిసెంబర్ 11న ఇచ్చిన నోటిఫికేషన్ రోస్టర్ విధానంలో తప్పులు ఉన్నాయని అభ్యర్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. తప్పులను సరిదిద్దకుంటే నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. న్యాయపరమైన ఇబ్బందులతో నోటిఫికేషన్ రద్దయ్యే పరిస్థితులు ఉంటాయని చెబుతున్నారు. రోస్టర్ విధానంలో తప్పుల తడకతో ఝూర?ండ్ లో నోటిఫికేషన్ రద్దయ్యి ఉద్యోగాలు పోయిన పరిస్థితులు ఇక్కడ కూడా ఎదురవుతాయని భయపడుతున్నారు. తప్పులు సరిదిద్దాలని అభ్యర్థులు కోరుతుంటే, మరోవైపు అడ్వకేట్ జనరల్ సైతం కోర్టులో తప్పులు ఉన్నాయని ఒప్పుకుంటే, హడావిడిగా ఈ నెల 23న పరీక్ష నిర్వహించాల్సిన అవసరం ఏంటని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం. %ూూాూజ% మొండిగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఏంటి అని అడుగు తున్నాం. రాష్ట వ్యాప్తంగా రోడ్లపై అభ్యర్థులు ఆందోళనలు చేస్తుంటే వారి విజ్ఞప్తి పట్టించుకోరా అని ప్రశ్నిస్తున్నాం. రోస్టర్ విధానంలో తప్పులు సరిదిద్దే అంశంపై, మెయిన్స్ పరీక్ష నిర్వహణపై కూటమి ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలని, ఆందోళనలో ఉన్న మెయిన్స్ అభ్యర్థులను పిలిచి చర్చించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని డిమాండ్ చేస్తున్నాం' అని మరో ట్వీట్ కూడా చేశారు.

# హైదరాబాద్ ఫోర్త్ సిటీ మెట్రో.. ఈ గ్రామాల మీదుగానే, డీపీఆర్‌పై కీలక ప్రకటన



హైదరాబాద్: హైదరాబాద్ ఫోర్త్ సిటీ మెట్రోపై కీలక అప్డేట్ వచ్చింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫోర్త్ సిటీకి మొత్తం 40 కి.మీ దూరంతో మెట్రోను నిర్మించనున్నారు. ఇందులో 18 కి.మీ భూమార్గంలో మెట్రో ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ మేరకు డీపీఆర్ రెడీ చేస్తున్నారు. పలు గ్రామాల మీదుగా మెట్రోను నిర్మించనుండగా.. ఆయా గ్రామాలకు మహర్దశ పట్టనుంది. భూముల ధరలకు రెక్కలు రానున్నాయి.తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ నగర విస్తరణలో భాగంగా ఫోర్త్ సిటీ నిర్మాణానికి సిద్ధమైన సంగతి తెలిసిందే. దాదాపు 15 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీగా ఫోర్త్ సిటీని నిర్మించనున్నారు. అత్యాధునిక వసతులు, మౌళిక సౌకర్యాలు ఫోర్త్ సిటీలో కల్పించనున్నారు. అందులో భాగంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫోర్త్ సిటీ వరకు మెట్రోను నిర్మించనున్నారు. 40 నిమిషాల్లో ఎయిర్‌పోర్టు నుంచి ఫోర్త్ సిటీకి చేరుకునేలా డీపీఆర్ సిద్ధం చేయనున్నారు. ఈ మేరకు హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో రైలు అధికారులు కసరత్తు చేస్తున్నారు. హెచ్ఎండీఏ, టీజీఐఐసీలతో కలిసి మెట్రోరైలు విస్తరణ ప్రణాళికను అధికారులు రెడీ చేస్తున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి మీర్‌ఖాన్‌పేటలో నిర్మాణంలో ఉన్న తెలంగాణ స్కిల్ యూనివర్సిటీ వరకు జరుగుతున్న సర్వే పనులను ఆదివారం హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్‌సిటీకి దాదాపు 40 కి.మీ.దూరం ఉంటుందని చెప్పారు. టర్మినల్ నుంచి మొదలై.. కొత్తగా చేపట్టే మెట్రో ట్రైన్ డిపో సమీపం నుంచి ఎయిర్‌పోర్టు సరిహద్దు గోడ వెంబడి మెట్రో మార్గం కొంత భూమార్గంలో, మరికొంత ఎలివేటెడ్‌గా నిర్మించనున్నట్లు చెప్పారు.బహదూర్‌గూడ, పెద్ద గోల్కొండలో రెండు మెట్రో స్టేషన్లను అత్యంత ఆకర్షణీయంగా అభివృద్ధి చేయనున్నారు. అక్కడ 1000 నుంచి 1500 ఎకరాల ప్రభుత్వ భూమిని అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు మెట్రోను డెవలప్ చేయనున్నారు. పెద్ద గోల్కొండ ఎగ్జిట్ నుంచి తుక్కుగూడ ఎగ్జిట్ మీదుగా రావిర్యాల ఎగ్జిట్ వరకు 14 కి.మీ. పొడవున మెట్రో ఎలివేటెడ్ మార్గం నిర్మించున్నారు. రావిర్యాల నుంచి కొంగరకలాన్, లేమూర్, తిమ్మాపూర్, రాచలూరు, గుమ్మడవెల్లి, పంజగూడ, మీర్‌ఖాన్ పేట వరకు మొత్తంగా 22 కి.మీ. దూరం ఉంటుంది. ఇందులో 18 కి.మీ. వరకు భూమార్గంలోనే మెట్రో ట్రైన్ మార్గం నిర్మించనున్నారు.ఇక్కడ హెచ్ఎండీఏ 100 మీటర్ల వెడల్పున గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మిస్తుండగా.. రహదారి మధ్యలో 22 మీటర్లు మెట్రోరైలుకు కేటాయించారు. ఇందులో మెట్రోని భూమార్గంలోనే నిర్మిస్తారు. మొత్తం ప్రతిపాదిత స్టేషన్ల సంఖ్య 16 కాగా.. భూమార్గంలో 18 కి.మీ నిర్మించనున్నారు. త్వరలోనే డీపీఆర్ తయారు చేసి మార్చి నెలాఖరుకు వరకు రాష్ట ప్రభుత్వ ఆమోదంతో కేంద్రానికి సమర్పిస్తామని ఎన్వీఎస్‌రెడ్డి వెల్లడించారు. కాగా, పలు గ్రామాల మీదుగా మెట్రో నిర్మిస్తుండగా.. ఆ ప్రాంతాల్లో ఊహించనంత అభివృద్ధి జరగనుంది. ఇప్పటికే ఆయా గ్రామాల్లో భూముల ధరలకు రెక్కలు రాగా.. వాటికి డిమాండ్ మరింత పెరగనుంది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

## మరోసారి శ్రీలంక అత్యుత్సాహం.. 32 మంది భారతీయ మత్స్యకారులను అరెస్ట్..!



న్యూఢిల్లీ : శ్రీలంక - భారతదేశం మధ్య సంబంధాలు ఇంకా సాధారణ స్థితికి రాలేదు. పొరుగు దేశ అధికారులు ఆదివారం(ఫిబ్రవరి 23) శ్రీలంక జలాల్లోకి ప్రవేశించారనే ఆరోపణలపై 32 మంది భారతీయ మత్స్యకారులను అరెస్టు చేశారు. వారి నుంచి ఐదు ఫిషింగ్ బోట్లను స్వాధీనం చేసుకున్నారు. దీంతో మత్స్యకారుల కుటుంబాల్లో ఆందోళన నెలకొంది.ఈ విషయం గురించి సమాచారం ఇస్తూ, శ్రీలంక నావికాదళం ఒక ప్రకటన విడుదల చేసింది. మన్నార్‌కు ఉత్తరాన ఉన్న సముద్ర ప్రాంతంలో ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించి ఈ వ్యక్తులను అరెస్టు చేసినట్లు తెలిపింది. “ఐదు భారతీయ ఫిషింగ్ బోట్లను స్వాధీనం చేసుకున్నారు. 32 మంది భారతీయ మత్స్యకారులను అరెస్టు చేశారు” అని ప్రకటనలో పేర్కొన్నారు.అరెస్టు చేసిన మత్స్యకారులను, వారి పడవలను తలైమన్నార్ పీర్‌కు తీసుకువచ్చామని, చట్టపరమైన చర్యల కోసం వారిని మన్నార్ ఫిషరీస్ ఇన్‌స్పెక్టర్‌కు అప్పగిస్తామని శ్రీలంక నేవీ తెలిపింది. ఈ ప్రకటన ప్రకారం, ఈ సంవత్సరం ఇప్పటివరకు నేవీ 131 మంది భారతీయ జాలర్లను అరెస్టు చేశారు. శ్రీలంక జలాల్లో అక్రమంగా చేపలు పట్టడంలో పాల్గొన్న 18 పడవలను స్వాధీనం చేసుకుంది. భారతదేశం - శ్రీలంక మధ్య మత్స్యకారుల సమస్య వివాదాస్పద అంశంగా ఉంది. శ్రీలంక నావికాదళ సిబ్బంది పాక్ జలసంధి ప్రాంతంలో భారత జాలర్లపై కాల్పులు జరిపి, శ్రీలంక జలాల్లోకి అక్రమంగా ప్రవేశించారనే ఆరోపణలతో అనేక సార్లు వారి పడవలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంవత్సరం ప్రారంభం నుండి, శ్రీలంక నావికాదళం 131 మంది మత్స్యకారులను అరెస్టు చేసి, 20 ట్రాలర్లను స్వాధీనం చేసుకుంది. ఈసారి అరెస్టయిన 32 మంది మత్స్యకారులు తమిళనాడుకు చెందినవారుగా భావిస్తున్నారు. తమ సహచరులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జాలర్లు ఆదివారం సమావేశం నిర్వహించారు.

## మందు బాబులకు బ్యాడ్ న్యూస్.. 3 రోజులు మద్యం షాపులు బంద్!



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మందు బాబులకు బ్యాడ్ న్యూస్ చెప్పింది. ఏకంగా 3 రోజుల వరకు మద్యం షాపులు మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఫిబ్రవరి 25 నుంచి 27వ తేదీ వరకు మద్యం దుకాణాలను మూసివేయనున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలోని దాదాపు సగానికి పైగా జిల్లాల్లో ఈ ఆదేశాలు అమల్లోకి రానున్నాయి. హైదరాబాద్ సిటీ శివారు ప్రాంతాల్లో కూడా లిక్కర్ షాపులు పూర్తిగా బంద్ కానున్నాయి. ఫిబ్రవరి 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి 27 సాయంత్రం 4 గంటల వరకు వైన్ షాపులు మూసి ఉండనున్నాయి. మద్యం షాపులతో పాటు కల్లు దుకాణాలు, బార్లు, రెస్టారెంట్లు కూడా క్లోజ్ కానున్నట్లు పేర్కొంది.వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఇక మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి కూడా అదే రోజు ఎన్నికలు జరుగుతాయి. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి ఏడు జిల్లాల్లో ఆయా నియోజకవర్గాల పరిధిలో మద్యం దుకాణాలను మూసివేయనున్నారు. అలాగే రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పలు గ్రామాల్లో కూడా ఈ నిబంధనలు అమల్లోకి రానున్నాయి. అలాగే యాదాద్రి జిల్లాలో కూడా ఈ నిబంధనలు అమల్లో ఉంటాయి. ఆయా గ్రామాలు ఎన్నికలు జరుగుతున్న నియోజకవర్గాల పరిధిలోకి రావడమే అందుకు కారణం. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.కాగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఉత్తర తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో పట్టభద్రుల స్థానంలో 56 మంది, టీచర్ల స్థానంలో 15 మంది పోటీలో నిలిచారు. . ఫిబ్రవరి 27న పోలింగ్ కోసం ఇప్పటికే అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. పోలింగ్ అనంతరం మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉంటుంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ఆంక్షలు విధించనున్నారు.

# ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సుల్లో అదనపు వసూలు.. టికెట్‌పై లేకుండానే.. ‘ఇది అన్యాయం సార్’




హైదరాబాద్: తెలంగాణలో కొన్ని రూట్లలో ఆర్టీసీ యాజమాన్యం కొత్తగా ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతోన్న సంగతి తెలిసిందే. అయితే ఆ బస్సుల్లో గ్రీన్ ట్యాక్స్ పేరుతో అదనపు వసూళ్లు చేస్తున్నారు. టికెట్‌పై ముద్రించకుండానే.. బస్సులను బట్టి రూ.10, రూ.20 అదనంగా వసూలు చేస్తున్నారు. దీనిపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది అన్యాయమని కండక్టర్లతో వాదనకు దిగుతున్నారు.తెలంగాణలో ఆర్టీసీ బస్సు ప్రయాణికుల సంఖ్య విపరీతంగా పెరిగింది. మహాలక్ష్మీ ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులోకి రావటంతో బస్సుల్లో రద్దీ పెరిగింది. గతంలో రోజుకు 30 లక్షల మంది బస్సుల్లో ప్రయాణిస్తే.. ప్రస్తుతం ఆ సంఖ్య దానికి డబుల్ అంటే 60 లక్షలకు చేరుకుంది. అందుకు తగ్గట్లుగానే ఆర్టీసీ అధికారులు కొత్త బస్సుల కొనుగోళ్లు చేస్తున్నారు. ఆర్టీసీ యాజమాన్యం కొత్త ఎలక్ట్రిక్ బస్సులను రోడ్డెక్కించింది. పర్యావరణాన్ని రక్షించటం, ఇంధన భారాన్ని తగ్గించుకునేందుకు ఈ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు.అయితే ఈ ఎలక్ట్రిక్ బస్సుల్లో గ్రీన్ ట్యాక్స్ పేరుతో టికెట్‌పై అదనపు ఛార్జీ వసూలు చేస్తున్నారు. ప్రయాణికులకు తెలియకుండానే టికెట్‌పై ఎక్స్‌ట్రా డబ్బులు తీసుకుంటున్నారు. దీనిపై ప్రయాణికుల నుంచి వ్యతిరేకత వస్తోంది. ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో అయితే రూ.10, మిగతా వాటిల్లో రూ.20 చొప్పున అదనంగా గ్రీన్ ట్యాక్ వసూలు చేస్తున్నారు. ట్యాక్స్ పేరుతో అదనంగా వసూలు చేస్తున్న విషయాన్ని టికెట్‌పై ప్రింట్ చేయటం లేదు. బస్సుల్లో రెగ్యూలర్‌గా ప్రయాణించే వారికి మాత్రమే ఈ అదనపు ఛార్జీ గురించి తెలుస్తోంది. ఎప్పుడో కానీ ప్రయాణించే వారు ఏమాత్రం గుర్తించలేదు. దీంతో చెప్పకుండా ఎందుకు అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారని పలువురు ప్రయాణికులు కండక్టర్లతో గొడవకు దిగుతున్నారు.గతంలో టికెట్‌పై బస్ ఛార్జీలతోపాటుగా సెస్ ఛార్జులు, టోల్‌గేట్ ఛార్జీల వివరాలను ప్రింట్ చేసేవారు. ప్రస్తుతం వరంగల్ రీజియన్‌లో 74 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ యాజమాన్యం నడిపిస్తోంది. హైదరాబాద్ రూట్లలో డీజిల్ బస్సులను సగానికి తగ్గించి వీటిని రన్ చేస్తున్నారు. మొత్తం 74 బస్సుల్లో 19 డీలక్స్, 34 ఎక్స్‌ప్రెస్, 21 సూపర్ లగ్జరీ బస్సులు ఉన్నాయి. ఈ బస్సుల్లో వరంగల్ నుంచి హైదరాబాద్‌కు డీలక్స్ బస్సుకు రూ.260 ఛార్జీ కాగా ప్రస్తుతం రూ.280 వసూలు చేస్తున్నారు. ఎక్స్‌ప్రెస్ బస్సులకు రూ.200 అయితే రూ.210, సూపర్ లగ్జరీ బస్సులకు రూ.300 అయితే రూ.320 వసూలు టికెట్ రూపంలో చేస్తున్నారు.ఎలక్ట్రిక్ బస్సుల్లో టికెట్‌పై గ్రీన్ ట్యాక్స్ అదనంగా పడుతుందని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా అమలవుతోం దన్నారు. అయితే టికెట్‌పై ప్రింట్ చేయకుండా డబ్బులు వసూలు చేయటంపై ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నా రు. ‘ఇది అన్యాయం సార్’ అని కండక్టర్ల వద్ద వాపోతున్నారు.

# కుంభమేళాకు వెళ్లిన మహిళ.. లాడ్జ్‌లో శవమైంది! సినిమా స్టోరీని మించి..



అమరావతి : 144 ఏళ్లకు ఒకసారి వచ్చే మహా కుంభమేళాకు దేశవిదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తే చేసిన పాపాలు పోతాయనే నమ్మకంతో కొన్ని కోట్ల మంది కుంభమేళాకు వెళ్లారు. అలాగే ఢిల్లీకి చెందిన అశోక్ బల్మికి, మీనాక్షి దంపతులు కూడా కుంభమేళాకు వెళ్లారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలకు ముందు భార్యభర్తలు ఫోన్లో ఫొటోలు కూడా దిగారు. వాటిని భర్త అశోక్ తన సోషల్ మీడియా అకౌంట్లలో కూడా పోస్ట్ చేశాడు. స్నానం చేసిన తర్వాత ఇద్దరూ దగ్గర్లోని ఓ లాడ్జ్‌లో రూమ్ తీసుకొని రాత్రికి అక్కడే బస చేశారు. ఉదయం బయటికి వచ్చిన తర్వాత అశోక్ తన పిల్లలకు ఫోన్ చేసి.. మీ అమ్మ కనిపించడం లేదని, కుంభమేళాలో తప్పిపోయిందని ఫోన్ చేసి చెప్పాడు.ఈ వార్త విన్న వింటనే అతని కొడుకు తన తల్లిని ఎలాగైనా వెతకాలని కుంభమేళాకు వచ్చాడు. తల్లి ఫోటో పట్టుకొని కుంభమేళాలో తిరిగాడు. చివరికి ఝూన్సీ పోలీస్ స్టేషన్‌కు కూడా వెళ్లాడు. తన తల్లి కుంభమేలాలో తప్పిపోయిందని, ఆమె ఫోటో ఇదే అంటూ చూపించాడు. ఆ ఫోటో చూసిన పోలీసులు ఆ కుర్రాడిని తీసుకొని.. దగ్గర్లోని ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లారు. అక్కడ మార్చురీలో ఓ మహిళ శవం ఆ కుర్రాడికి చూపించారు. అంతే ఆ కుర్రాడి గుండె పగిలిపోయింది. మార్చురీలో పడి ఉన్న శవం మా అమ్మదే అంటూ ఆ కుర్రాడు దిక్కులుపిక్కటిల్లేలా కన్నీళ్లు పెట్టుకున్నాడు. అతన్ని ఓదార్చిన పోలీసులు. ఆ మహిళ ఎలా చనిపోయిందో చెప్పారు. దగ్గరల్లోని ఓ లాడ్జ్ బాత్‌రూమ్‌లో రక్తపు మడుగులో పడి ఉండగా, ఆ లాడ్జ్ నిర్వాహకులు తమకు సమాచారం ఇస్తే.. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు మృతురాలి కుమారుడికి చెప్పారు.అదేంటి మా అమ్మ కుంభమేళాలో తప్పిపోయిందని మా నాన్న ఫోన్ చేసి చెప్పాడు. ఆయన కూడా మా అమ్మను వెతుకుతున్నాడుగా అని చెప్పాడు. వెంటనే పోలీసులకు అనుమానం వచ్చింది. వెంటనే ఫోన్ చేసి వాళ్ల నాన్న అశోక్‌ను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి అదుపులోకి తీసుకున్నారు. ఇక్కడి నుంచి కేసు కీలక మలుపు తీసుకుంది. కుంభమేళా పరిసరాల్లో ఎక్కడెక్కడ తిరిగారు అనే వివరాలను అశోక్‌ను అడిగి తెలుసుకున్నారు పోలీసులు. తీరా పలు సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలిస్తే.. పోలీసులకు దిమ్మతిరిగే నిజాలు తెలిశాయి .త్రివేణి సంగమంలో స్నానాలు చేసిన తర్వాత దంపతులిద్దరూ దగ్గరల్లోని ఓ లాడ్జ్‌లోకి కలిసి వెళ్లినట్లు ఉంది. కానీ, బయటికి మాత్రం అశోక్ ఒక్కడే వచ్చినట్లు ఉంది. దీంతో పోలీసులు తమదైన స్టైల్‌లో అశోక్‌ను విచారించగా.. తన భార్యను తానే చంపినట్లు నేరం అంగీకరించాడు. ఒక ప్లాన్ ప్రకారం భార్యను బలవంతంగా కుంభమేళా తీసుకొచ్చాడు. మంచిగా ఉంటున్నట్లు నటిస్తూ.. పిల్లలకు కూడా అనుమానం రాకుండా త్రివేణి సంగమంలో స్నానం చేస్తున్న సమయంలో భార్యతో ఫొటోలు దిగి సోషల్ మీడియాలో కూడా పోస్ట్ చేశాడు. తీరా లాడ్జ్‌కి తీసుకెళ్లి ఆమెను ఓ పదునైన ఆయుధంతో పొడిచి చంపేశాడు.ఆ తర్వాత ఏం తెలియనట్లు పిల్లలకు ఫోన్ చేసి మీ అమ్మ తప్పిపోయిందంటూ నటించాడు. కుంభమేళా లాంటి భారీ జనం వచ్చే కార్యక్రమంలో అమ్మ తప్పిపోయిందంటే పిల్లలు నమ్మేసి, ఆమెను గురించి పట్టించుకోరేమో అనుకున్నాడు. కానీ, కొడుకు రాకతో క్రైమ్ బయటపడింది. అసలింతకీ అతను భార్యను ఎందుకు చంపాడంటే.. అతనికి మరో మహిళతో సంబంధం ఉంది, ఈ విషయమైన తరచూ భార్యభర్తల మధ్య గొడవలు అయ్యేవి. ఎలాగైనా భార్య అడ్డుతొలగించుకోవాలని అనుకున్న అశోక్ కుంభమేలా లాంటి పవిత్ర కార్యక్రమానికి తీసుకెళ్లి ఈ దారుణానికి పాల్పడ్డాడు.

# ఒబేసిటీపై పోరాటం.. 10 మందిని నామినేట్ చేసిన ప్రధాని మోదీ! ఒక్కొక్కరు మరో 10 మందిని..



న్యూఢిల్లీ :ఒబేసిటీ(ఊబకాయం, స్థూలకాయం) పెద్ద ఆరోగ్య సమస్యగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. 2022లో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 250 కోట్ల మంది అధిక బరువుతో బాధపడుతున్నట్లు డబ్ల్యూహెచ్ఓ(వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్) నివేదికలు చెబుతున్నాయని వివరించారు. అలాగే ఇండియాలో కూడా ఎనిమిది మందిలో ఒకరు అధిక బరువుతో బాధపడుతున్నారని, ఈ సమస్య నుంచి అధిగమించాలని ప్రధాని మోదీ తన మన్‌కీ బాత్ కార్యక్రమంలో పిలుపునిచ్చారు. తినే ఆహారంలో నూనె వాడకాన్ని తగ్గించడంపై కూడా మోదీ మాట్లాడారు. అయితే.. ఆదివారం తన మనకీ బాత్‌కార్యక్రమంలో ఒబేసిటీ, వంట్లలో నూనె వాడకం తగ్గించడం గురించి మాట్లాడిన మోదీ.. దీన్ని ఒక ఉద్యమంలా కొనసాగించేందుకు ఓ 10 మంది ప్రముఖులను నామినేట్ చేశారు.అధిక బరువు సమస్యను నివారించడం, ఆహారంలో నూనె వాడకం తగ్గించడంపై అవగాహన కల్పించడమే కాకుండా, దానికి అసరమైన జాగ్రత్త చర్యలు తీసుకునేంటూ ఈ మూమెంట్‌ను మరింత ముందు తీసుకెళ్లేందుకు ప్రధాని పది మందిని నామినేట్ చేస్తూ ఎక్స్ వీడియో పోస్ట్ చేశారు. “నిన్నటి మన్‌కీ బాత్‌లో చెప్పినట్లుగా.. ఊబకాయంపై పోరా టాన్ని బలోపేతం చేయడానికి, ఆహారంలో నూనె వినియోగాన్ని తగ్గించడంపై అవగాహన కల్పించడానికి నేను ఈ వ్యక్తులను నామినేట్ చేయాలనుకుంటున్నాను. మన ఈ ఉద్యమం మరింత పెద్దదిగా మారేందుకు ఒక్కొక్కరు మరో పది మందిని నామినేట్ చేయాలని కూడా కోరుతున్నాను” ప్రధాని మోదీ ట్వీట్‌చేశారు. అయితే మోదీ నామినేట్ చేసిన వారిలో మహీంద్ర గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్ర, భోజ్‌పురి నటుడు, గాయకుడు, బీజేపీ నేత నిరహువా(దినేష్ లాల్ యాదవ్), అథ్లెట్ మనూ భాకర్, వెయిట్‌లిఫ్టర్ మీరాబాయ్ చాను, మలయాళ నటుడు మోహన్‌లాల్, ఇన్ఫోసిస్ కో ఫౌండర్ నందన్ నీలేకని, జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, నటుడు మాధవన్, సింగర్ శ్రేయా ఘోషల్, సుధా మూర్తి ఉన్నారు.ఎందుకు మోదీ ఈ ఉద్యమం మొదలుపెట్టారంటే.. ఊబకాయం తెలియకుండానే అనేక మంది జీవితాలను క్లిష్టం చేస్తుంది. ఊబకాయం శరీరంలో కొవ్వు అధిక ంగా పేరుకుపోవడం, మధుమేహం, గుండె జబ్బులు, రక్తపోటుతో పాటు మరికొన్ని రకాల క్యాన్సర్లు వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర పానీయాలు, ఫాస్ట్ ఫుడ్ వంటి ఆహార పదార్థాలు బరువు పెరగడానికి కారణం అవుతున్నాయి. అలాగే అధిక నూనె వినియోగం ఊబకాయానికి ప్రధాన కారణం, ఎందుకంటే నూనెలు కేలరీలు అధికంగా ఉంటాయి, ఒక టేబుల్ స్పూన్ నూనె దాదాపు 120 కేలరీలు కలిగి ఉంటుంది. ఎక్కువ శుద్ధి చేసిన నూనెలను తీసుకోవడం, ముఖ్యంగా ట్రాన్స్ ఫ్యాట్స్, ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉన్న నూనెను వాడటం వల్ల కొవ్వు అధికంగా పేరుకుపోయేలా చేస్తాయి. ఇది బరువు పెరగడానికి కారణం అవుతుంది. కాలక్రమేణా, అధిక నూనె వినియోగం జీవక్రియకు అంతరాయం కలిగిస్తుంది, చెడు కొలెస్ట్రాల్‌ను పెంచి, ఇన్సులిన్ నిరోధకతకు దోహదం చేస్తుంది. అందుకే ఊబకాయంపై పోరాటం గురించి ప్రధాని మోదీ తన మన్‌కీ బాత్‌లో ప్రస్తావించడమే కాకుండా.. ప్రజలకు అవగాహన కల్పించాలని ఓ పది మంది ప్రముఖులను నామినేట్ చేశారు. చూడాలి మరి ఆ పది మంది ఎవరిని నామినేట్ చేస్తారో.

# Delhi CM Rekha Gupta Blames AAP For Empty Treasury, Vows To Implement 2,500 Women's Aid Scheme

Delhi Chief Minister Rekha Gupta stated on Sunday that the previous AAP government had left the public treasury depleted. However, she assured that her administration would still implement the ?2,500 monthly financial assistance scheme for women.Ahead of the assembly elections, the Bharatiya Janata Party (BJP) had pledged financial support of ?2,500 per month for women from economically disadvantaged backgrounds under the 'Mahila Samriddhi Yojana' and ?21,000 for pregnant women, as outlined in its Delhi election manifesto."The financial situation inherited from the previous government is such that, upon reviewing it with officials, the public treasury appears completely empty. The Mahila Samriddhi Yojana is a regular initiative for the people of Delhi, a continuous endeavour for our sisters, and we will introduce it with meticulous planning," Gupta stated during a press conference.She further announced that all MLAs would take their oaths during the first session of the Delhi government. Additionally, the Speaker and Deputy Speaker would be elected, while the pro tem speakers would be sworn in by the Lieutenant Governor on Monday.Meanwhile, former Delhi Chief Minister and AAP leader Atishi wrote to Rekha Gupta, requesting a meeting with the AAP legislative delegation on 23rd February to discuss the implementation of the ?2,500 monthly scheme for women, a promise made by Prime Minister Narendra Modi during the election campaign.Atishi highlighted that, despite the first cabinet meeting taking place on 20th February, the promised scheme had not yet been approved. She remarked, "The women of Delhi placed their trust in Modi Ji's guarantee, but now they feel betrayed."She further stated that if PM Modi's assurance had been genuine, the women's aid scheme would have been sanctioned in the first cabinet meeting. Accusing Chief Minister Rekha Gupta of revealing Modi's "false promises" on her very first day in office, Atishi commented:"If Modi Ji's guarantee had been real, the women's financial assistance scheme would have been approved in the first cabinet meeting. However, on her very first day as Chief Minister, Rekha Gupta has exposed Modi Ji's false claims, proving that his guarantee amounts to nothing more than a 'jumla.'""At every public platform, Modi Ji repeatedly assured that women would receive ?2,500. Even BJP President JP Nadda, during a press conference, stated that the scheme would be approved in the first cabinet meeting. However, this has not happened," she added.Atishi also pointed out that Modi had promised the financial aid would be transferred by 8th March and questioned whether CM Rekha Gupta would once again fail to fulfil his assurance."Modi Ji specifically stated that ?2,500 would be transferred to women's bank accounts by 8th March. I ask Rekha Gupta-will she once again prove Modi Ji's guarantee to be false on that date?" Atishi questioned.

## Mumbai To Bengaluru Airfare Skyrockets As Bus Services Halt Over Language Row



..Bus services between Maharashtra and Karnataka have been suspended due to fresh tensions over the Marathi-Kannada language issue. Nearly all operators, including the Maharashtra State Road Transport Corporation (MSRTC) and the Karnataka State Road Transport Corporation (KSRTC), have stopped services over safety concerns for passengers and staff. The suspension has led to a sharp rise in air fares between Mumbai and Bengaluru, according to a Hindustan Times (HT) report.As per the same report, Murad Naik, vice chairperson of the Mumbai Bus Malak Sangathana, confirmed that most private buses between the two states had also halted operations due to unrest in border areas.

Mumbai To Bengaluru Airfare

The dispute mainly affects Belgavi and nearby areas in north Karnataka, where many Marathi speakers live. This region has seen several protests and incidents of violence over language issues in the past.

Recent Incidents Escalate Tensions

Tensions flared up last week when a KSRTC bus conductor was allegedly assaulted in Belagavi after an argument with two students over speaking in Kannada instead of Marathi. On Friday, a pro-Kannada group allegedly attacked an MSRTC bus driver who spoke Marathi. In response, members of the Shiv Sena (UBT) held a protest in Pune's Swargate area on Saturday night, where buses with Karnataka registration plates were smeared with black paint.KSRTC operates around 120 buses daily from Belgavi to Maharashtra, while MSRTC runs about 250 services to Karnataka. Private operators also provide nearly 500 daily services. However, due to the ongoing tensions, most of these buses have been suspended, sources said. The services will resume only when the situation improves.The affected routes include services to and from Mumbai, Thane, Pune, Dharashiv, Sangli, Solapur, Kolhapur, Sawantwadi, Belgavi, Mysuru, Bengaluru, Bijapur, and Niphani.

Passengers Face Travel Disruptions

Passengers who had booked tickets on these routes are being refunded, Naik confirmed. Many people are now choosing alternative travel options.Sohail Kazi, a passenger from Mumbai, said he had to change his travel plans due to the bus suspensions. "Instead of taking a direct bus to Bengaluru, I will go to Goa first and then take another bus from there," he said. He avoided travelling via Kolhapur, fearing being stranded or overcharged by taxis crossing the state border.

Airfares Soar Due To High Demand

The suspension of bus services has led to a surge in airfares between Mumbai and Bengaluru. On Sunday, the cost of a ticket on Indigo's evening flight reached Rs 17,500, while Akasa Air's late-night flight was priced at Rs 12,000. The highest fare was for Air India's 9.30pm flight, which cost Rs 30,000 per ticket. Flights from Bengaluru to Mumbai were priced between Rs 10,000 and Rs 23,000.Senior officials from both states are closely monitoring the situation before deciding on resuming public transport services.

# UP Police Register Cases Against 140 Social Media Accounts For Spreading Fake News

Authorities in Prayagraj have taken action against misleading social media content related to the Maha Kumbh. Deputy Inspector General of Police Vaibhav Krishna stated that 13 FIRs were filed against 140 accounts for spreading false information. He also assured that preparations are in place for the Maha Shivratri festival on February 26, 2025."13 FIRs have been registered against 140 social media handles that shared misleading content...Today, more than one crore people have taken a holy dip," Vaibhav Krishna told.Deputy Superintendent of Police Yashwant Singh highlighted increased security measures at Ayodhya Dham Railway Station. "We have increased alertness ahead of the Mahakumbh 'snan' on Maha Shivratri. Additional security has been deployed here, after which the total number of personnel deployed is more than 350. Barricading has been done all around. A holding area has been set up and passengers are being brought here," DSP Singh emphasised.He further explained that devotees can only access the platform when their train arrives to prevent overcrowding. Announcements are made regularly to keep passengers informed, ensuring safety and smooth operations during this busy period.



Devotee Influx and Arrangements

The Uttar Pradesh government reported that nearly 8.773 million people had already taken a holy dip at Triveni Sangam by Sunday. Chief Minister Yogi Adityanath mentioned that a total of 620 million devotees visited the Mahakumbh mela in Prayagraj, highlighting its significance.A significant number of devotees continue to arrive for the Maha Kumbh, with the final major bath scheduled for Maha Shivratri on February 26. The authorities expect a massive influx during this festival and have implemented extensive crowd control measures to manage ../it effectively.

Ensuring Smooth Festival Operations

The police have made comprehensive arrangements to ensure smooth traffic flow during the festival. "Complete arrangements have been made for the upcoming Shivratri festival... Efforts will be made to ensure that there is no traffic jam anywhere in the Mahakumbh area. All arrangements should run smoothly...No matter how big the crowd is, we are fully prepared," Vaibhav Krishna added.

# Marine Drive Racing: Residents Demand Action Against Reckless Bikers

Youngsters on expensive superbikes and modified motorcycles are causing a disturbance at Marine Drive, particularly during the early hours of the weekend, as per a Mid-day report. According to the Marine Drive Citizens Association, these bikers engage in stunts and racing, creating noise that disrupts the sleep of local residents.Residents have reported this issue for several years, despite making repeated complaints to the authorities. Rajesh Gupta, vice president of the Marine Drive Citizens Association, highlighted the problem in the Mid-day report: "The majority of citizens in the area are elderly people whose sleep is always disturbed because of the noise pollution created by these bikers."



Marine Drive Racing

Siddharth Daftary, a 48-year-old businessperson, described a recent incident where loud noise from motorcyclists disturbed his family's rest around 3:45 am. "These bikers have no regard for the law; they jump traffic signals, ride without helmets, perform dangerous stunts like wheelies, and engage in reckless racing at Marine Drive," he said, sharing that he had recorded videos of the racers on his phone.Many residents are frustrated with the lack of police action. Daftary pointed out, "These bikers are a menace, especially on weekends, and stay in the promenade for at least one to two hours. They can be easily caught, but the traffic police seem more focused on slapping fines on car owners rather than stopping the biker problem."Another resident, Suresh Chhabria, questioned the effectiveness of the CCTV cameras in the area, suggesting that the police should be able to track down the bikers. He expressed concerns about the cameras' ability to capture the registration numbers of speeding motorcycles, saying, "If the cameras are not working properly, the home department should consider replacing or upgrading them. Why the delay?"A senior police officer, who wished to remain anonymous, acknowledged the issue with the cameras. "The alphanumeric digits are often too small, or LED lights are fixed on the number plates, making it difficult for the cameras to capture clear images," the officer explained.Nilesh Bagul, the senior inspector of Marine Drive police station, assured residents that police are taking action. "After we learnt about racing at Marine Drive, police officers started chasing the bikers. While many escaped, one biker abandoned his motorcycle during the pursuit and fled towards Marine Lines railway station. We have confiscated the motorcycle and will use the registration number to track him down and address this gang's activities," he stated.Sources in the police department revealed that many of the racers come from Pune, Kalyan, and central suburbs of Mumbai, highlighting the need for a coordinated response to this ongoing issue. Residents hope for quicker action from the police to restore peace at Marine Drive.

# Fire Erupts at Factory in Hyderabad's Kukatpally, Causing Rs 5-10 Lakh in Damage

A massive fire broke out at MN Polymers in Prashanth Nagar, Kukatpally, on Sunday night, causing significant damage to the facility. The factory, which manufactures paper plates and plastic glasses, was engulfed in flames after a suspected short circuit triggered the blaze. The fire quickly spread, consuming raw materials and finished products stored on the premises.Balanagar Fire Officer Jaganmohan arrived at the scene and supervised the rescue operations, ensuring a swift and efficient response. Firefighters battled the flames for over three hours before successfully bringing the situation under control. Thankfully, no injuries or casualties were reported.

Fire Erupts at Factory in Hyderabad

The sudden fire outbreak caused panic among workers, who rushed to evacuate the building as the flames intensified. Local residents, noticing the blaze, immediately alerted the fire department, which responded promptly to prevent further escalation.The financial loss is yet to be fully assessed, but preliminary estimates suggest damages worth Rs 5-10 lakh. The fire destroyed a large portion of the factory's inventory, including raw materials and finished goods ready for sale. Authorities have launched an investigation to determine the exact cause of the short circuit and assess whether any safety violations contributed to the incident. Officials are also reviewing fire safety protocols at the facility to prevent similar incidents in the future.



Rising Fire Incidents in Hyderabad Raise Safety Concerns

A series of fire incidents in Hyderabad have raised safety concerns. On February 22, 2025, a tipper truck caught fire in Kachavani Singaram, Medchal, but quick action by the driver and firefighters prevented casualties. The same day, a fire at Manikanta Timber Depot in Karmanghat, Saroornagar, caused significant damage but was controlled within an hour.With multiple fire incidents occurring in a short span, authorities are urging businesses and residents to follow strict fire safety measures. Investigations are underway to determine the causes and ensure proper precautions are in place to prevent further mishaps.

## Nagpur-Goa Shaktipeeth Expressway: A Journey of 21 Hours Cut To 10.5 Hours—But At What Cost?



..The Maharashtra State Road Development Corporation (MSRDC) is preparing to restart the land acquisition survey for the Nagpur-Goa Shaktipeeth Expressway, a project spanning 802 kilometres, according to a Free Press Journal. This survey was paused last year due to intense protests that occurred before the state legislative assembly elections.This new expressway aims to significantly cut travel time between Nagpur and Goa from 21 hours to about 10.5 hours. However, it has faced strong opposition from farmers and activists. Many critics express concerns that the project will lead to displacement, loss of fertile agricultural land, inadequate compensation, and insufficient environmental impact assessments.

Nagpur-Goa Shaktipeeth Expressway

Now that the elections are over, the MSRDC plans to resume the survey within two weeks, excluding Kolhapur. According to a report by Hindustan Times, Kolhapur, Solapur, and Sangli experienced the most significant protests since June 2024, which led the government to pause ground activities in September. Out of the 27,000 acres required for the expressway, approximately 9,500 acres will need to be acquired from these three districts.Once the survey is complete, the land acquisition process will begin, which is expected to take a few months. The state government aims to complete the expressway by the end of 2029, making it Maharashtra's longest expressway, surpassing the 701-kilometre Hindu Hrudaysamrat Balasaheb Thackeray Maharashtra Samruddhi Mahamarg, which connects Mumbai and Nagpur.Opposition Plans Firm Protests Against the ProjectOpposition to the expressway remains strong. The Congress party has announced intentions to protest against the project, arguing that it will make farmers from 12 districts homeless, despite existing routes between Nagpur and Goa. Member of the Legislative Council (MLC) Satej Patil has warned of street protests rather than legal actions, with a major demonstration planned outside the state assembly on March 12 during the budget session, which runs from March 3 to 25.The expressway will pass through several districts, including Wardha, Yavatmal, Hingoli, Nanded, Parbhani, Latur, Beed, Dharashiv (Osmanabad), Solapur, Sangli, Kolhapur, and Sindhudurg. Kolhapur, under the leadership of MLC Patil, has become a central hub for resistance. In Latur, farmers organized by the Swabhimani Shetkari Sanghatana protested outside Tehsil offices on January 24, raising concerns about the acquisition of 481 acres of farmland and its potential impact on local agriculture.

Plans To Extend the Expressway To Mopa Airport

The expressway will begin at Pavnar near Wardha and extend to Patradevi in North Goa, integrating with the Mumbai-Nagpur Samruddhi Expressway to improve connectivity. In a recent meeting, Maharashtra officials requested permission from their Goan counterparts to allow additional construction near the newly opened Manohar International Airport at Mopa, aiming to enhance accessibility and

## Bengaluru's Yellow Line Inches Closer to Launch with CMRS Inspection




The much-awaited Yellow Line of Namma Metro, which has faced delays due to train shortages, is set for an important safety inspection. The Commissioner of Metro Rail Safety (CMRS) will inspect the first driverless train for this corridor on February 24.The Bengaluru Metro Rail Corporation Limited (BMRCL) received six train coaches from China on February 14, 2025, which were delivered to the Hebbagodi metro depot. A senior BMRCL official confirmed that the driverless train has passed several internal tests and is now ready for the CMRS inspection. However, this inspection is only for the train. A full safety check of the entire Yellow Line is planned for the end of March.

Bengaluru Metro's Shift to Driverless Technology

The introduction of driverless trains is part of BMRCL's move to a Communication-Based Train Control (CBTC) system, a first for Bengaluru Metro. Currently, the metro uses the DTG (Distance-To-Go) signalling system. CBTC technology will reduce the gap between trains from 2.5 minutes to just 90 seconds, helping ease congestion.Although these new trains are designed to run automatically, BMRCL will initially deploy train operators to ensure a smooth transition.

About the Yellow Line

The Yellow Line spans 19.15 km from R.V. Road to Bommasandra, covering important areas like Electronics City. It has 16 elevated stations, linking the Green Line at R.V. Road Station and the Pink Line at Jayadeva Hospital Station. This corridor aims to improve connectivity for South Bengaluru residents and major corporate hubs like Infosys and Biocon.

Delay in Train Deliveries

The delay in launching the Yellow Line is mainly due to a contract issue. In 2019, BMRCL awarded a ?1,578-crore contract to China Railway Rolling Stock Corporation (CRRC) to supply 216 metro coaches. However, CRRC failed to set up a factory in India as required, delaying train deliveries.In response, BMRCL issued warnings to CRRC and considered invoking a ?372-crore bank guarantee. Later, CRRC partnered with Titagarh Wagons in Kolkata to manufacture the remaining coaches.Apart from the prototype driverless train, CRRC is also supplying a DTG-based train. The remaining 34 train sets (14 CBTC and 20 DTG) are being built by Titagarh Rail Systems Limited in West Bengal.

Extensive Testing Before Operations

Before the driverless trains start commercial operations, they must pass 37 tests, including signalling, telecommunications, and power supply checks. Key safety assessments include Oscillation Trials by the Research Designs and Standards Organisation (RDSO), followed by the CMRS inspection.Final approval from the Railway Board is required before the trains can carry passengers. If all approvals are secured, the Yellow Line's driverless train is expected to start running by April 2025.

## PM Kisan Yojana: PM Modi To Release 19th Installment Today In Bhagalpur

Prime Minister Narendra Modi on Monday will release the 19th installment of the PM Kisan Samman Nidhi Yojana in Bhagalpur, Bihar. Prime Minister is also scheduled to address a public rally at the Airport Ground today, where Bihar Chief Minister Nitish Kumar will join him. The rally anticipates a turnout of approximately 5 lakh farmers.The PM Kisan Samman Nidhi Yojana is a central government initiative aimed at providing financial support to small and marginal farmers across India. Eligible farmers receive Rs 6,000 annually, distributed in three equal installments of Rs 2,000 each. These funds are directly transferred to their bank accounts over the course of a financial year.To qualify for the 19th instalment of PM-KISAN, farmers must meet specific criteria. They should own cultivable land and be classified as small or marginal farmers.




Additionally, they must not be retirees receiving a pension of Rs 10,000 or more per month. Farmers should also not have filed income tax returns or be institutional landholders.Checking one's beneficiary status under the PM Kisan Yojana is straightforward. Start by visiting the official website and locating the Beneficiary Status Page on the homepage. After clicking on "Beneficiary Status," enter your Aadhaar Number or Account Number and click "Get Data." This will allow you to view your beneficiary status. Farmers can link their phone numbers to the PM Kisan Yojana by visiting a nearby Com mon Service Center (CS C) or logging into the official website: https:// /pmkisan.gov.in. On the homepage, select 'Update Mobile Nu mber.' Enter your registered Aadhaar number along with the new mobile number on the new page and submit it for verification.The event will not only focus on distributing funds but also includes a public meeting as part of its agenda. Prime Minister Modi's presence underscores the importance of this scheme in supporting India's agricultural community.










# కుల్దీప్ యాదవ్ ట్రిపుల్ సెంచరీ



టీమిండియాలో అత్యుత్తమ స్పిన్నర్లలో ఒకరైన కుల్దీప్ యాదవ్ సైలెంట్ గా భారీ మైలురాయిని సాధించాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా పాకిస్థాన్ తో ఆదివారం జరిగిన మ్యాచ్ లో మూడు కీలక వికెట్లు పడగొట్టి భారత జట్టు విజయంలో ముఖ్య పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ కేవలం 241 పరుగులు మాత్రమే చేసింది. కుల్దీప్ యాదవ్ 9 ఓవర్లలో 40 పరుగులకు 3 వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా కుల్దీప్ యాదవ్ మిడిల్ ఆర్డర్ లోని ఇద్దరు పాక్ బ్యాటర్లు సల్మాన్ ఆఘా, షాహీన్ షా అఫ్రిదిలను వరుసగా ఔట్ చేయడం ద్వారా పాకిస్థాన్ జట్టుపై తీవ్ర ఒత్తిడిని పెంచాడు.ఈ మ్యాచ్ లో కుల్దీప్ యాదవ్ మూడు వికెట్లు పడగొట్టడం ద్వారా అంతర్జాతీయ క్రికెట్ లో 300 వికెట్ల మైలురాయిని చేరుకున్నాడు. భారత్ తరఫున 300 వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో కుల్దీప్ ఇప్పుడు 13వ స్థానంలో ఉన్నాడు. అంతే కాకుండా 300 వికెట్ల మైలురాయిని చేరుకున్న ఐదో భారత స్పిన్నర్ గా కుల్దీప్ నిలిచాడు. ఈ నేపథ్యంలో కుల్దీప్ పలువురి ప్రశంసలు అందుకున్నాడు.

కుల్దీవ్ యాదవ్ అంతర్జాతీయ క్రికెట్ గణాంకాలు..

లిటెస్టులు: 13 మ్యాచ్ లు, 56 వికెట్లు, బెస్ట్ బౌలింగ్ 5/40.

లివన్డేలు: 109 మ్యాచ్ లు, 174 వికెట్లు, బెస్ట్ బౌలింగ్ 6/25.

లిటీ-20 మ్యాచ్ లు: 40 మ్యాచ్ లు, 69 వికెట్లు, బెస్ట్ బౌలింగ్ 5/17.

అంతర్జాతీయ క్రికెట్ లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్ల పూర్తి జాబితా..

అనిల్ కుంబ్లే-953
రవిచంద్రన్ అశ్విన్-765
హర్భజన్ సింగ్-707
కపిల్ దేవ్ -687
రవీంద్ర జడేజా-604
జహీర్ ఖాన్-597
జవకల్ శ్రీనాథ్-551
మహ్మద్ షమీ-458
జస్ప్రీత్ బుమ్రా-443
ఇషాంత్ శర్మ-434
అజిత్ అగార్కర్ -349
ఇర్ఫాన్ పఠాన్-301
కుల్దీప్ యాదవ్-301లి

: ఇండియా-పాక్ ఫ్యాన్స్ హృదయాలను కొల్లగొట్టిన ఈ సుందరి ఎవరో తెలుసా?%×చీణ జం౹ాఖ%: ఇండియా-పాక్ ఫ్యాన్స్ హృదయాలను కొల్లగొట్టిన ఈ సుందరి ఎవరో తెలుసా?

ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కు కుల్దీప్ అర్హుడు..

భారత్, పాక్ మ్యాచ్ లో అద్భుతమైన సెంచరీతో విరాట్ కోహ్లీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికయ్యాడు. కానీ కొంత మంది ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కు మరొక ఆటగాడు అర్హుడని పేర్కొన్నారు. ఆ ఆటగాడు మరెవరో కాదు కుల్దీప్ యాదవ్. ఈ మ్యాచ్ లో కుల్దీప్ 3 వికెట్లు పడగొట్టాడు. పాకిస్థాన్ ఇన్నింగ్స్ లో ప్రమాదకరమైన బ్యాటర్ల సల్మాన్ అలీ ఆఘా, షాహీన్ షా అఫ్రిది, నసీమ్ షాలను ఔట్ చేశాడు. ఈ మ్యాచ్ లో పాకిస్థాన్ భారీ స్కోరు చేయకుండా కుల్దీప్ ఆపాడు. ఈ నేపథ్యంలో కుల్దీప్ యాదవ్ కూడా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కు అర్హుడని కొందరు అభిప్రాయపడుతున్నారు.

# కోహ్లీ సెంచరీ.. గంభీర్ రియాక్షన్ వైరల్



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ దుమ్మురేపాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా పాకిస్థాన్‌తో జరిగిన హైఓల్టేజ్ మ్యాచ్‌లో సెంచరీతో చెలరేగాడు. దాంతో ఈ మ్యాచ్‌లో టీమిండియా 6 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. గెలుపుతో టీమిండియా గ్రూప్-ఏ నుంచి సెమీస్ బెర్త్‌ను కూడా ఖరారు చేసుకుంది. అయితే ఈ మ్యాచ్ ముందు వరకు విరాట్ కోహ్లీ పేలవ ఫామ్‌తో తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాడు. కానీ అసలు సిసలు పోరులో తన క్లాస్ గేమ్‌తో సత్తా చాటి విమర్శకుల నోళ్లు మూయించాడు.పరిస్థితులకు తగ్గట్లు ప్రశాంతంగా క్విక్ సింగిల్స్, డబుల్స్‌తో నాటకీయ పరిణామాల మధ్య సెంచరీ మార్క్ అందుకున్నాడు. విరాట్ కోహ్లీ శతకానికి టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌లోని ఆటగాళ్లంతా ఫిదా అయ్యారు. రోహిత్ శర్మ అయితే తెగ సంతోషం వ్యక్తం చేశాడు. ఇక ఈ మ్యాచ్ ఆసాంతం సీరియస్‌గా కనిపించిన గౌతమ్ గంభీర్.. కోహ్లీ సెంచరీతో చిరునవ్వులు చిందించాడు. అనంతరం మైదానంలోకి వెళ్లి కోహ్లీని హత్తుకొని ప్రత్యేకంగా అభినందించాడు.%ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో, ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. గతంలో ఈ ఇద్దరు పలు సందర్భాల్లో గొడవ పడిన విషయం తెలిసిందే. ఐపీఎల్ సందర్భంగా రెండు సార్లు ఈ ఇద్దరూ కొట్టుకోవడానికే సిద్దమయ్యారు. ఢిల్లీకే చెందిన ఈ ఇద్దరూ మైదానంలో తమ జట్లకు ప్రాతినిథ్యం వహిస్తూ వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలోనే గంభీర్ అవకాశం దొరికినప్పుడల్లా కోహ్లీని విమర్శించేవాడు.ముఖ్యంగా అతను కెప్టెన్‌గా ఉన్నప్పుడు.. గంభీర్ విమర్శల దాడి మరి ఎక్కువగా ఉండేది. అతన్ని సారథ్య బాధ్యతల నుంచి తప్పించాలనే తరుచూ డిమాండ్ చేసేవాడు. హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత కోహ్లీతో సయోధ్య కుదుర్చుకున్న గంభీర్.. ఎలాంటి గొడవల్లేకుండా ఓ ఆటగాడిగానే ట్రీట్ చేస్తున్నాడు. కానీ సోషల్ మీడియా వేదికగా కోహ్లీ ఫ్యాన్స్ మాత్రం గంభీర్‌ను విశ్వసించడం లేదు. ఈ క్రమంలోనే కోహ్లీ సెంచరీ నేపథ్యంలో గంభీర్ రియాక్షన్‌కు ప్రాధాన్యత నెలకొంది.

# బ్లాక్ బస్టర్ గా 'డ్రాగన్'.. రూ.100 కోట్లు పక్కానా!



కోలీవుడ్ నటుడు ప్రదీప్ రంగనాథన్.. లవ్ టుడే మూవీతో తెలుగు ఆడియన్స్ కు దగ్గరైన విషయం తెలిసిందే. తన డెబ్యూ సినిమాతోనే అటు తమిళంలో.. ఇటు తెలుగులో మంచి హిట్ ను సాధించారు. తన యాక్టింగ్ తో మెప్పించారు. ఇప్పుడు రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ చిత్రంతో థియేటర్లలో సందడి చేస్తున్నారు. అశ్వత్ మారిముత్తు తెరకెక్కించిన ఆ మూవీ రీసెంట్ గా రిలీజ్ అయింది.అయితే వరల్డ్ వైడ్ గా 1500 స్క్రీన్లలో, ఇండియాలో 1000 స్క్రీన్లలో సినిమా రిలీజ్ అవ్వగా.. తమిళంలో ఏజీఎస్ సొంతంగా విడుదల చేసింది. తెలుగు రాష్ట్రాల్లో ఏషియన్ సురేష్ డిస్ట్రిబ్యూటర్స్ గ్రాండ్ గా విడుదల చేసింది. ఇప్పుడు రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ మూవీ.. బాక్సాఫీస్ వద్ద అదరగొడుతోంది. అన్ని సెంటర్స్ లో మంచి రెస్పాన్స్ అందుకుంటోంది.తొలిరోజు రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ మూవీ.. మోస్తరు వసూళ్లు రాబడుతుందని ట్రేడ్ పండితులు అంచనా వేశారు. కానీ అంచనాలు తలకిందులు చేసి రెట్టింపు వసూళ్లను రాబట్టింది. అయితే ఇప్పటివరకు వరల్డ్ వైడ్ గా బాక్సాఫీస్ వద్ద రూ.45 కోట్లు రాబట్టినట్లు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో రూ.5.5 కోట్లు వసూలు చేసినట్లు సమాచారం.దీంతో వీకెండ్ కల్లా రూ.100 కోట్లు గ్రాస్ వసూళ్లు రాబట్టే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది. ఇప్పుడు ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. మూవీ టీమ్ కు బెస్ట్ విషెస్ చెబుతున్నారు నెటిజన్లు. నవ్విస్తూనే మంచి మెసేజ్ ఇచ్చిన మూవీ అని కొనియాడుతున్నారు. ప్రదీప్ మరిన్ని హిట్స్ కొట్టాలని ఆశిస్తున్నారు.ఇక సినిమా విషయానికొస్తే.. యూత్ ఫుల్ లవ్ డ్రామాగా అశ్వత్ మారుముత్తు తెరకెక్కించగా.. ఏజీఎస్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై కళాపతి నిర్మించారు. యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్, కాయడు లోహర్ ఫిమేల్ లీడ్ రోల్స్ లో నటించారు. ప్రముఖ దర్శకులు కేఎస్ రవికుమార్, గౌతమ్ వాసుదేవ్ మీనన్ నటించారు.నటి స్నేహ గెస్ట్ రోల్ లో మెరిశారు. జార్జ్ మార్యన్, ఇందుమతి తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. లియోన్ జేమ్స్ మ్యూజిక్ అందించగా.. సినిమాటోగ్రాఫర్ గా నికేత్ బొమ్మిరెడ్డి వ్యవహరించారు. ప్రదీప్ ఈ రాఘవ్ ఎడిటింగ్ బాధ్యతలు చూసుకున్నారు. మొత్తానికి రూ.40 కోట్ల బడ్జెట్ తో రూపొందిన రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ మూవీ అందరినీ ఓ రేంజ్ లో మెప్పిస్తోంది. మరి మీరు చూశారా?

# బాలీవుడ్‌లో బుజ్జి తల్లి బిజీ బిజీ



నాగ చైతన్యతో కలిసి 'తండేల్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సాయి పల్లవి కొత్తగా తెలుగు సినిమాలకు కమిట్ కావడం లేదు. కోలీవుడ్‌లోనూ ఒకటి రెండు సినిమాలు మాత్రమే చేస్తుంది. కెరీర్ ఆరంభం నుంచి కూడా మెల్ల మెల్లగా సినిమాలు చేస్తూ వస్తున్న సాయి పల్లవి ఇప్పుడు కూడా అదే ఫార్ములాని ఫాలో అవుతుంది. ఇబ్బడి ముబ్బడిగా సినిమాలకు కమిట్ కావడం లేదు. ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటూ కెరీర్‌లో ముందుకు సాగుతుంది. ప్రస్తుతం సాయి పల్లవి దృష్టి మొత్తం బాలీవుడ్ సినిమాల ఉన్నట్లు తెలుస్తోంది. సాయి పల్లవి ప్రస్తుతం హిందీ రామాయణం సినిమాలో నటిస్తుంది. సీత పాత్ర కోసం సాయి పల్లవి బల్క్ డేట్లు ఇచ్చినట్లు సమాచారం అందుతోంది.హిందీలో రామాయణం ప్రాజెక్ట్‌తో పాటు మరో సినిమాను సైతం సాయి పల్లవి కమిట్ అయింది. బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్ ఖాన్ తనయుడు జునైద్ ఖాన్ హీరోగా రూపొందుతున్న సినిమాలో సాయి పల్లవి హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమా ప్రకటించి చాలా కాలం అయినా జునైద్ ఖాన్ ఇతర ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉండటం వల్ల ఇన్నాళ్లు షూటింగ్ నత్త నడకన సాగింది. ఇటీవలే జునైద్ ఖాన్ నటించిన లవ్‌యాపా సినిమా విడుదలైంది. ఖుషీ కపూర్ హీరోయిన్‌గా నటించిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడింది. తమిళ్‌లో సూపర్ హిట్ అయిన సినిమాకు లవ్ యాపా రీమేక్. హిందీ ప్రేక్షకులు లవ్‌యాపా ను తిరస్కరించారు.ఇటీవల ఒక ఇంటర్వ్యూలో అమీర్ ఖాన్ మాట్లాడుతూ... తన ప్రాజెక్ట్‌ల ఫెయిల్యూర్ కంటే లవ్ యాపా సినిమా ఫెయిల్యూర్ తనకు ఎక్కువ బాధను కలిగించిందని అన్నారు. అయితే ఆ సినిమాలో జునైద్ ఖాన్ నటనతో పాటు, స్క్రీన్ ప్రజెన్స్ బాగున్నట్లు అమీర్ ఖాన్ పేర్కొన్నాడు. అతడి ఫిల్మ్ కెరీర్ గురించి తనకు ఎలాంటి అనుమానం లేదని, భవిష్యత్తులో కచ్చితంగా మంచి స్టార్‌డం దక్కించుకుంటాడనే నమ్మకంను, విశ్వాసంను అమీర్ ఖాన్ వ్యక్తం చేశారు. కొడుకుపై తండ్రికి ఇలా నమ్మకం ఉండటం సహజం. ప్రస్తుతం జునైద్ చేస్తున్న సినిమాపై అందరిలోనూ అంచనాలు ఉన్నాయి.ఏ సినిమా చేసినా మినిమం హిట్‌ను సొంతం చేసుకుంటూ, తన నటనతో అందరినీ అలరిస్తున్న సాయి పల్లవి హీరోయిన్‌గా నటిస్తున్న సినిమా కావడంతో జునైద్ ఖాన్ తదుపరి సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకోవడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. జునైద్ ఖాన్, సాయి పల్లవి జంట రొమాంటిక్ లవ్ స్టోరీ కోసం హిందీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హిందీలో హిట్ అయితే తెలుగు, తమిళ్‌లోనూ డబ్ అయ్యి థియేట్రికల్ రిలీజ్ చేసే అవకాశాలు ఉన్నాయి. సాయి పల్లవి ఒక వైపు రామాయణం సినిమా షూటింగ్‌లో పాల్గొంటూనే మరోవైపు జునైద్ ఖాన్ సినిమాలోనూ సాయి పల్లవి నటిస్తోంది. మొత్తానికి బాలీవుడ్‌లో ఈ బుజ్జితల్లి బిజీ బిజీ.

# రండి.. రండి దయ చేయండంటూ పిలుస్తున్నాం ఇలా!




తెలుగు పరిశ్రమ నటులు భాషతో సంబంధం లేకుండా అన్ని భాషల దర్శకులతోనూ పని చేయడానికి ఆసక్తి చూపిస్తారు. అందులోనూ తమిళ దర్శకులు అంటే మరింత ఆసక్తితో పని చేస్తుంటారు. సొంతింటి రుచి కంటే పొరుగింట పుల్లకూరకే రుచి కాస్త ఎక్కువ అని బలంగానే నమ్ముతుంటారు. త్వరలోనే కొన్ని కాంబినేషన్స్ వెండి తెరకు ఎక్కడానికి ఆసక్తి చూపిస్తున్నాయి.పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ యువ సంచలనం లోకేష్ కనగరాజ్ తో సినిమా చేయడానికి ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఇద్దరి మధ్య చర్చలు జరిగినట్లు వార్తలొస్తున్నాయి. 2027లో ప్రాజెక్ట్ పట్టాలెక్కు తుందంటున్నారు. అలాగే కింగ్ నాగార్జున కోలీవుడ్ కి చెందిన నవీన్ అనే కొత్త కుర్రాడితో పనిచేయడానికి ఇంట్రెస్ట్ గా ఉన్నారు.ఈ చిత్రాన్ని సితార ఎంటర్ టైన్ మెంట్స్ నిర్మిస్తుందని సమాచారం. ఇక ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా అట్లీతో సినిమాకు కొంత కాలంగా చర్చలు జరుపుతున్నాడు. ఇప్పుడా చర్చలు దాదాపు కొలిక్కి వచ్చినట్లే కనిపిస్తుంది. సన్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని నిర్మించడానికి ముందుకొస్తుందని సమాచారం. ఈ ప్రాజెక్ట్ కోసం బన్నీ గురూజీని పక్కనబెడుతున్నాడు అనే ప్రచారం జరుగుతోంది.అలాగే జైలర్ దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తో యంగ్ టైగర్ ఎన్టీఆర్ కూడా సినిమా చేయడానికి రెడీ అవుతున్నట్లు సమాచారం. నెల్సన్ జైలర్ 2 తర్వాత... తారక్ , ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్ తర్వాత ఇద్దరు చేతులు కలిపే అవకాశం ఉందంటున్నారు. అలాగే నేచురల్ స్టార్ నాని కూడా డాన్ డైరెక్టర్ శిబీ చక్ర వర్తితో ఓ సినిమాకి ఒప్పందం చేసుకున్నట్లు వార్తలొస్తున్నాయి. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించడానికి ముందుకొస్తుంది. ఇంకా మరికొంత మంది హీరోలు కూడా కోలీవుడ్ మేకర్స్ కి టచ్ లో ఉన్నట్లు సమాచారం.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM